




నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం
శనివారం 19, జూలై, 2025



# కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయడమే ప్రభుత్వ లక్ష్యం

- అదనంగా భద్రాచలం నియోజకవర్గానికి 1500 ఇందిరమ్మ ఇండ్ల మంజూరు..
- రెవెన్యూ, గృహ నిర్మాణ, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి..

భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్)- కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయడమే ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యమని రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగలి శ్రీనివాసరెడ్డి అన్నారు.శుక్రవారం భద్రాచలం లోఉన్న గిరిజన భవన్‌లో ఇందిరా మహిళా శక్తి సంబరాలు భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం అధ్యక్షతన నిర్వహించారు.. ఈ నేపథ్యంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసిన మంత్రిని భారీ ఎత్తున తరలి వచ్చిన మహిళలు మంత్రికి ఘనంగా స్వాగతం పలికారు.. మంత్రి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

2లో





- పినపాక నియోజకవర్గానికి అదనంగా 1500 ఇందిరమ్మ ఇండ్ల మంజూరు..
- ఈఎస్ఐ ఆసుపత్రి స్థాపనకు ముందడుగు..
- సీతారామ ఎత్తిపోతల పథకం ద్వారా పినపాక నియోజకవర్గం ఆయకట్టుకు సాగునీరు అందజేస్తాం..
- ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి...

2లో

# గోదావరి ముంపు ప్రాంత ప్రజలకు ఇంటి స్థలంతో పాటు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు

బూర్గంపాడు, సూర్య (మేజర్ న్యూస్) - పినపాక నియోజకవర్గ పరిధిలోని బూర్గంపాడు మార్కెట్ యార్డ్ ఆవరణలో ఇందిరా మహిళా శక్తి సంబరాలు ఘనంగా నిర్వహించారు. పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించిన ఇందిరా మహిళా శక్తి సంబరాలు కార్యక్రమానికి రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచారం ,పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, భద్రాచలం ఐటిడిఏ పిఓ రాహుల్ తో కలిసి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా సభా ప్రాంగణానికి విచ్చేసిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి మహిళలు ఘన స్వాగతం పలికారు.



# రాష్ట్రానికి అన్యాయం చేస్తున్న సీఎం రేవంత్

## బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

ఖమ్మం సూర్య బ్యూరో : తమపై ఎన్ని తప్పుడు కేసులు పెట్టినా, ఎంత మాట్లాడినా ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు రేవంత్ రెడ్డిని వదిలిపెట్టబోమని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మాయ మాటలతో ప్రజలను మభ్యపెడుతూ తమపై నిరాధారమైన ఆరోపణలు చేస్తూ, ప్రజా ధనాన్ని దోచుకుంటు తన సొంత మంత్రులు, కుటుంబ సభ్యుల ఫోన్లను ట్యాప్ చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి కుట్రలను బయటపెడతానని అన్నారు. శుక్రవారం ఖమ్మంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తో కలిసి విలేకరులతో మాట్లాడుతూ, రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఫోన్లను ట్యాప్ చేస్తున్నారని ఆరోపించారు.

3లో



- అన్ని పథకాలు మహిళల పేరునే.. ఏ పథకమైన మహాలక్ష్మల చేతుల్లోనే..
- సంక్షేమ కార్యక్రమాలు ఆపే ప్రసక్తే లేదు

# మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకునేలా ప్రభుత్వ చేయూత...

## రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

- ఖమ్మం నియోజకవర్గ స్థాయి ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమీషనర్ సునీల్ దత్ లతో కలిసి పాల్గొన్న మంత్రి తుమ్మల

ఖమ్మం, ఖమ్మం సూర్య బ్యూరో జూలై -18 : రాష్ట్రంలో మహిళలు ఆర్థికంగా నిలద్రొక్కుకునేలా ప్రభుత్వం అన్ని విధాలుగా చేయూత ఇస్తుందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మంత్రి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ లతో కలిసి, శుక్రవారం స్థానిక వెలుగుమట్ల అర్బన్ పార్క్ లో చేపట్టిన ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, రాష్ట్రంలో చేపడుతున్న అన్ని పథకాలు మహిళల పేరునే అని, ఏ పథకమైన మహాలక్ష్ముల చేతుల్లోనే అని అన్నారు.

3లో



# కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయడమే ప్రభుత్వ లక్ష్యం





మొదటి పేజీ తరువాయి

ఈ క్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన భద్రాచలం నియోజకవర్గ పరిధిలోని మహిళా స్వయం శక్తి సంఘాల ద్వారా చేపడుతున్న పనులు, మహిళల సంక్షేమానికి ప్రభుత్వం కల్పిస్తున్న ప్రగతి నివేదికలను వివరించారు. తర్వాత మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రసంగించారు. మహిళల ను ఆర్థికంగా అభివృద్ధి చేయాలని ఆలోచనతో ప్రభుత్వం పని చేస్తుందని తెలంగాణ రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయడమే ధ్యేయంగా ప్రభుత్వ ఇందిరమ్మ ప్రభుత్వము మహిళల అభివృద్ధి కోసం పాటు పడుతుందని మంత్రి తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో మహిళల సాధికారత కోసం ప్రభుత్వం చారిత్రక నిర్ణయాలు తీసుకుంటోందని మంత్రి పేర్కొన్నారు. వడ్డీ లేని రుణాలు, మహిళల కోసం ప్రత్యేకంగా రూపొందించిన బీమా భద్రత పథకాలు, ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత విద్యుత్, రేషన్ కార్డులు, సబ్సిడీ బియ్యం వంటి పథకాలు నిజమైన సంక్షేమ పాలనకు నిదర్శనమని ఆయన వివరించారు.గత పాలనలో చెల్లించని రూ 3750 కోట్ల పావల వడ్డీ బకాయిలు చెల్లించలేదని అన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం ఎర్పడిన తర్వాత 865 కోట్లు మహిళా సంఘాల ఖాతాల్లో జమ చేశామని మంత్రి చెప్పారు. అంతేకాక, మహిళా సభ్యుల బీమా పథకాన్ని పునరుద్ధరించి, సహజ మరణానికి 2 లక్షలు, ప్రమాద మరణానికి 10 లక్షల బీమా కల్పించినట్లు వివరించారు.గత పాలనలో 18 నుండి 60 ఏళ్ల వయస్సు మహిళలకే స్వయం సహాయక సంఘాల్లో సభ్యత్వం ఉండేది. ఇప్పుడు 15 నుండి 65 ఏళ్ల వయస్సు గల మహిళలకు సభ్యత్వ అవకాశాన్ని కల్పించడం ద్వారా లక్షలాది మంది లబ్ధిపొందుతారని తెలిపారు. పేదలకు ఇళ్ల నిర్మాణం ప్రధాన లక్ష్యంగా తీసుకున్న ప్రభుత్వం, తొలి దశలో అశ్వరావుపేట నియోజకవర్గానికి 4,500 ఇళ్లను మంజూరు చేసింది. భద్రాచలం నియోజకవర్గానికి అదనంగా 1500 ఇందిరమ్మ ఇండ్ల మంజూరుకు ఆదేశాలు జారీ చేసినట్లు వెల్లడించారు. రాబోయే మూడున్నర సంవత్సరాల్లో రాష్ట్రవ్యాప్తంగా 4.5 లక్షల ఇళ్ల నిర్మాణం లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు.మహిళల అభివృద్ధికి దోహదపడేలా వెయ్యి సోలార్ యూనిట్లు, పెట్రోల్ బంకుల నిర్వహణ, మహిళా సంఘాల పేరుపై బస్సుల కొనుగోలు వంటి ఆవిష్కరణాత్మక కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడం ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.గత ప్రభుత్వం పేదలకు రేషన్ కార్డులే ఇవ్వలేకపోయిందని, నేటి ఇందిరమ్మ ప్రభుత్వం మాత్రం రేషన్ కార్డుతో పాటు, ఆరోగ్యానికి హానికరమైన దొడ్డు బియ్యం స్థానంలో పోషక విలువలతో కూడిన సన్నబియ్యాన్ని అందించుతోందని మంత్రి అన్నారు. గిరిజన ప్రాంతాల్లో తాటాకు ఇళ్లను ప్రత్యక్షంగా పరిశీలించి, ప్రతి గూడెంకు విడతలవారీగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరుతో పేదల కష్టాలను తీర్చే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు.

### భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ

మహిళా సంఘాల ద్వారా భద్రాచలం ఖ్యాతి ప్రపంచవ్యాప్తంగా వ్యాప్తి చెందిందన్నారు. భద్రాచలం నియోజకవర్గ పరిధిలోని 390 మహిళ సమాఖ్య సంఘాల ద్వారా సుమారు 40000 మంది మహిళలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. మహిళా శక్తి ద్వారా సమాజాభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. మహిళలకు వడ్డీ లేని రుణాలు, మహిళల ద్వారా ఆర్టీసీ బస్సుల నిర్వహణ, ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల కరెంటు వంటి సంక్షేమ పథకాలు మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చెందెందుకు ఉపయోగపడుతున్నాయి అన్నారు. భద్రాచలంలోని గిరిజన మహిళలు తయారు చేసే రాగి మాల్ట్ ద్వారా ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు లభించింది అన్నారు. ఇందిర మహిళా శక్తి సంఘాల ద్వారా ఆహార పదార్థాలు తయారీతో భద్రాచలం నియోజకవర్గం ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుందని తెలిపారు.

–జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ

భద్రాచలం నియోజకవర్గంలోని మహిళలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నారని కలెక్టర్ అన్నారు. ఈ ప్రాంత మహిళలు తయారు చేసే ఆహార పదార్థాలు దేశంలోని ఇతర ప్రాంతాల మహిళలకు ఆదర్శప్రాయం అన్నారు.ప్రభుత్వం నేడు మహిళల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోంది. రేషన్ కార్డుల మంజూరు, ఆర్థిక సహాయ పథకాలు, స్వయం ఉపాధి అవకాశాలు వంటి వాటి ద్వారా ఇంట్లో ఉన్న సమస్యలకు పరిష్కార మార్గాలు చూపుతోంది అన్నారు.

### ఐటీడీఏ పీవో రాహుల్ మాట్లాడుతూ.

ప్రభుత్వం మహిళలకు కల్పిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగపరచుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని అన్నారు. ప్రభుత్వం మహిళల అభివృద్ధి కోసం ప్రత్యేకంగా మహిళల పేరు మీదే ఇందిరమ్మ ఇండ్ల మంజూరు, రేషన్ కార్డులు, వడ్డీ లేని రుణాలు, ఆర్టీసీ బస్సులు నిర్వహణ, రూ 500 లకే గ్యాస్ బండ వంటి అనేక సంక్షేమ పథకాలు చేపడుతుందని వాటిని ఉపయోగించుకొని మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెంది రాష్ట్ర అభివృద్ధికి దోహదపడాలని ఆయన అన్నారు. అనంతరం భద్రాచలం నియోజకవర్గం పరిధిలోని 268 స్వయం సహాయక సంఘాలకు రూ 17.64 కోట్లు, బ్యాంకు లింకేజీ ద్వారా 268 స్వయం సహాయక సంఘాలకు 17.64 కోట్లు మరియు లోన్ బీమా ద్వారా 17 మంది సభ్యులకు రూ 22 లక్షల 49 వేల 230లు, లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో నాగలక్ష్మి, డి ఎస్ఓ రుక్మిణి, భద్రాచలం తాసిల్దార్ వెంకటేశ్వర్లు, ప్రభుత్వ అధికారులు,ప్రజా ప్రతినిధులు, మహిళా సమైక్య సభ్యులు పాల్గొన్నారు.

# గోదావరి ముంపు ప్రాంత ప్రజలకు ఇంటి స్థలంతో పాటు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు



మొదటి పేజీ తరువాయి

అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన పినపాక నియోజకవర్గం పరిధిలో మహిళా స్వయం శక్తి సంఘాల ద్వారా చేపడుతున్న పనులు ప్రభుత్వం మహిళల అభివృద్ధికి కల్పిస్తున్న పథకాల గురించి ప్రగతి నివేదికను తెలియజేశారు. అనంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మహిళల సాధికారత కోసం ప్రభుత్వం చారిత్రక నిర్ణయాలు తీసుకుంటోందన్నారు. వడ్డీ లేని రుణాలు తో పాటు, మహిళల కోసం ప్రత్యేకంగా తీసుకువచ్చిన బీమా భద్రత పథకాలు, ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత విద్యుత్, రేషన్ కార్డులు, సబ్సిడీ బియ్యం వంటి పథకాలు నిజమైన సంక్షేమ పాలనకు నిదర్శనమని తెలిపారు.గత ప్రభుత్వం పాలనలో ఎనిమిది లక్షల కోట్ల అప్పు తెచ్చి కాలేశ్వరం, మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ వంటి ప్రాజెక్టులు ఎంతో అద్భుతం అని చెప్పిన అవి ఏ పేదవాడికి ఉపయోగపడలేదని, పేదల జీవితాల్లో అసలు మార్పే రాలేదన్నారు. ఏ రాష్ట్ర ప్రభుత్వము చేయని విధంగా ప్రజల దీవెనలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఆడబిడ్డలకు భరోసా ఇచ్చే ప్రభుత్వంగా రూపాంతరం చెందిందన్నారు. గత ప్రభుత్వం రూ 3075 కోట్లు పావలా వడ్డీకి సంబంధించిన బకాయిలు చెల్లించలేదని, ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటి వరకూ రూ 865 కోట్లు పావల వడ్డీ కింద మహిళా సంఘాల ఖాతాల్లో జమ చేశామన్నారు. అదేవిధంగా, మహిళా సభ్యుల బీమా పథకాన్ని పునరుద్ధరించి, సహజ మరణానికి రూ.2 లక్షలు, ప్రమాద మరణానికి రూ.10 లక్షల బీమా భద్రత కల్పించినట్లు తెలిపారు. గత పాలనలో 18, 60 ఏళ్ల వయస్సులో మాత్రమే మహిళా స్వయం శక్తి సంఘాల్లో సభ్యత్వం ఉండేదని, ఇప్పుడైతే 15, 65 ఏళ్ల మహిళలు సభ్యులయ్యే అవకాశం కల్పించినట్లు మంత్రి తెలియజేశారు. ఇది లక్షలాది మంది మహిళలకు లబ్ధి చేకూరుస్తుందని చెప్పారు.పేదలకు ఇళ్ల నిర్మాణం ప్రధాన ప్రాధాన్యతగా తీసుకున్న ప్రభుత్వం మొదటి విడతలో పినపాక నియోజకవర్గానికి 4,500 ఇళ్లను మంజూరు చేసిందన్నారు. పినపాక నియోజకవర్గానికి అదనంగా మరో 1500 ఇందిరమ్మ ఇండ్ల మంజూరుకు ఆదేశాలు జారీ చేసినట్లు మంత్రి వెల్లడించారు. రాబోయే మూడున్నర సంవత్సరాల్లో రాష్ట్రవ్యాప్తంగా 4.5 లక్షల ఇళ్ల నిర్మాణం లక్ష్యంగా ముందుకు సాగుతామని వెల్లడించారు.అలాగే, మహిళల అభివృద్ధికి దోహదపడేలా వెయ్యి సోలార్ యూనిట్లు, పెట్రోల్ బంకుల నిర్వహణ, మహిళా సంఘాల పేరుపై బస్సుల కొనుగోలు వంటి ఆవిష్కరణాత్మక చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ఈ ఇందిరమ్మ ప్రభుత్వం లక్ష్యమని మంత్రి తెలిపారు.గత ప్రభుత్వం పేదవాడి పొట్ట నింపుకునే తెల్ల రేషన్ కార్డు ఇవ్వడం మర్చిపోతే ఈనాటి ఇందిరమ్మ ప్రభుత్వం రేషన్ కార్డు మాత్రమే కాకుండా దొడ్డు బియ్యం స్థానంలో ఆడబిడ్డలకి సన్నబియ్యం ఇస్తామని చెప్పి ఇస్తున్న ప్రభుత్వం ఇందిరమ్మ ప్రభుత్వం అని అన్నారు. గిరిజన ప్రాంతాల్లో తాటాకు ఇల్లు ఉండే ప్రతి గూడాన్ని ప్రత్యక్షంగా చూసి పేదవాడి బాధలు ఆవేదనను తీర్చే విధంగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసినట్లు మంత్రి తెలిపారు. చాలా సంవత్సరాలుగా గిరిజన ప్రాంతంలో గిరిజనులు గిరిజన ఇతరులు సాగు చేస్తున్న పోడు భూమి దారులను ఇబ్బందులకు చేయవద్దని అధికారులు అత్యుత్సాహంతో వారిని ఇబ్బందులకు గురి చేస్తే ఉపేక్షించేది లేదని మంత్రి తెలిపారు. పేదవాడికి సాయం చేసే, వాడికి అండగా ఉండి పేదవాడి కన్నీరు తుడిచే ప్రభుత్వం పేదోడికి భరోసా ఇచ్చే ప్రభుత్వం ఇందిరమ్మ ప్రభుత్వమని మంత్రి అన్నారు.సీతారామ ఎత్తిపోతల పథకం ద్వారా పినపాక నియోజకవర్గం లోని సుమారు 40 వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందిస్తామని తెలిపారు. పరిశ్రమలు అధికంగా ఉన్న ఈ మారుమూల గిరిజన ప్రాంతంలో పొల్యూషన్ కూడా అధికంగా ఉంటుందని, కార్మికుల వైద్య సేవల కోసం రెవెన్యూ శాఖ మంత్రిగా ఈఎస్ఐ ఆసుపత్రి నిర్మాణానికి భూమి కేటాయించే విధంగా తగిన చర్యలు తీసుకుంటానని మంత్రి హామీ ఇచ్చారు. గోదావరి పరివాహక ప్రాంతమైన పినపాక మరియు భద్రాచలం నియోజకవర్గం వర్షాకాలం వచ్చిందంటే ముంపు ప్రాంత ప్రజలు బిక్కుబిక్కుమంటూ జీవనం సాగించేవారని, ముంపు ప్రాంత ప్రజల సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా వారికి ఇంటి స్థలంతో పాటు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని మంత్రి ఈ సందర్భంగా వెల్లడించారు. అనంతరం పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. పినపాక నియోజకవర్గం లో 4700 స్వయం సహాయక సంఘాలలో 46వేల మంది మహిళలు సభ్యులుగా కొనసాగుతున్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలోని మహిళలను కోటీశ్వరులుగా చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేయడం ద్వారా కుటుంబం, గ్రామం మరియు రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ఆర్థిక మహిళలకు 500 రూపాయలకే గ్యాస్ బండ, మహిళల పేరు మీదే ఇందిరమ్మ ఇండ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యు, రేషన్ కార్డులు, పెట్రోల్ బంకుల నిర్వహణ వంటి ఎన్నో కార్యక్రమాలు ప్రభుత్వం చేపడుతుందన్నారు. పినపాక నియోజకవర్గం అభివృద్ధిలో భాగంగా నియోజకవర్గంలో ఇప్పటికే 4500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని, గిరిజన విద్యార్థులకు మెరుగైన విద్యా సౌకర్యం అందించే దిశగా ఇంటిగ్రేటెడ్ పాఠశాల స్థాపనకు మంజూరు, మహిళా సంఘాల ద్వారా ఆర్టీసీ బస్సు నిర్వహణ వంటి కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన దోమలపాడు ప్రాజెక్టు అభివృద్ధి కోసం నిధులు కేటాయించవలసిందిగా మంత్రిని కోరారు. అదేవిధంగా నియోజకవర్గంలో ఈఎస్ఐ ఆసుపత్రి స్థాపన మరియు సీతారామ ఎత్తిపోతల పథకం ద్వారా సాగునీరు అందించాలని మంత్రిని కోరారు.జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ ఇందిరా మహిళా శక్తి సంబరాలు మహిళల అభివృద్ధికి నిలువెత్తు నిదర్శనం..మహిళల ఆర్థిక, సామాజిక అభివృద్ధికి రూ 500 లకు గ్యాస్ సిలిండర్లు, ఉచితంగా 200 యూనిట్ల విద్యుత్, ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలు మహిళలకు మరింతగా స్వేచ్ఛను కలిగిస్తున్నాయని చెప్పారు. ఇంటి పనులతో పాటు మహిళలు స్వయం ఉపాధికి తగిన నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుంటూ కొత్త యూనిట్లను స్థాపిస్తూ మోడల్‌గా మారుతున్నారని వివరించారు. వడ్డీ లేని రుణాలు, మహిళా శక్తి కార్యక్రమాల ద్వారా మహిళలు అన్ని రంగాల్లో ముందుకు వెళ్తున్నారని, గ్రామీణ స్థాయిలోనూ మహిళల భాగస్వామ్యం పెరుగుతోందని తెలిపారు.ఇంటికి యజమానిగా మారుతున్న మహిళలు ప్రభుత్వ సహకారంతో స్వయం సమృద్ధికి పురోగమిస్తున్నారని కలెక్టర్ అన్నారు.అనంతరం బ్యాంకు లింకేజీ ద్వారా 19.18 కోట్లు, వడ్డీ లేని రుణాలు 3341 సంఘాలకు రూ 3.26 కోట్లు, రుణబీమా ద్వారా రూ 5లక్షల 5,19 ల చెక్కులను లబ్ధిదారులకు మంత్రి చేతుల మీదుగా అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈవో నాగలక్ష్మి, పినపాక బూర్గంపాడు తాసిల్దారులు కె వి కె ప్రసాద్, నరేష్,వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, మహిళా సమాఖ్య సభ్యులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రానికి అన్యాయం చేస్తున్న సీఎం రేవంత్

మొదటి పేజీ తరువాయి

పొంగులేటి ఇంటిపై ఈడీ దాడులు జరిగి ఏడాది గడిచినా, వివరాలు వెల్లడించలేదని, ఈ సంఘటన సీఎంకు, మంత్రులకు, బీజేపీ అగ్ర నాయకులకు మధ్య ఉన్న సంబంధాన్ని వెల్లడిస్తుందని ఆయన అన్నారు. కోడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌లో రూ.4000 కోట్ల విలువైన పనులు పొంగులేటికి అప్పగించారని ఆయన ఆరోపించారు. ఏపీ మంత్రి లోకేష్‌ను కలిస్తే తప్పేంటి అని ప్రశ్నించారు. చిట్ చాట్‌ల పేరుతో తనపై నిరాధార ఆరోపణలు చేస్తున్న రేవంత్ రెడ్డికి త్వరలోనే గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. ప్రజలు అధికారం ఇస్తే చంద్రబాబు నాయుడుకు నీళ్లు, రాహుల్ గాంధీకి నిధులు ఇస్తున్నాడని కానీ రాష్ట్ర ప్రజలకు బూడిద మాత్రమే ఇస్తారని ఆయన అన్నారు. గోదావరి నీటిలో రాష్ట్ర వాటా స్పష్టంగా ఉన్న తర్వాతే ఇతర ప్రాజెక్టులకు అనుమతి ఇవ్వాలని, లేకుంటే మరో తెలంగాణ ఉద్యమాన్ని ప్రకటిస్తామని హెచ్చరించారు. తాము ఆంధ్ర ప్రజలకు వ్యతిరేకం కాదని, తెలంగాణకు అన్యాయం జరుగుతుంటే తాము మౌనంగా ఉండబోమన్నారు. ఈ సందర్భంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కేటీఆర్ అత్యంత దారుణమైన వ్యాఖ్యలు చేయడం గమనార్హం. 42 శాతం రిజర్వేషన్లు, సబ్ ప్లాన్ పేరుతో బీసీలను మోసం చేశారని, ఎరువులు, విత్తనాల కొరతతో రైతులు ఇబ్బంది పడుతుంటే ప్రభుత్వం నిద్రపోతోందని ఆరోపించారు. వారిపై ఎన్ని అక్రమ కేసులు పెట్టినా, ఎంత మాట్లాడినా, ఎన్ని విచక్షణారహిత విధానాలు అమలు చేసినా, కాంగ్రెస్ ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చే వరకు తాము వెనక్కి తగ్గబోమని అన్నారు. తెలంగాణ రాష్ట్రానికి బలమైన పునాదులు వేయడమే లక్ష్యంగా కేసీఆర్ పదేళ్లపాటు పనిచేశారని, వ్యవసాయం, నీటిపారుదల, పట్టణాభివృద్ధి, గ్రామీణ ప్రగతి, విద్య, వైద్యం, గిరిజన, దళిత సంక్షేమం, మైనారిటీలు, మహిళలు, ఇతర బలహీన వర్గాల సంక్షేమం కోసం కృషి చేశారని, తెలంగాణను ప్రతి రంగంలోనూ భారతదేశానికి ఆదర్శంగా నిలిపారని గుర్తు చేశారు. ఇప్పుడు ఎన్నికలు జరిగితే బీఆర్ఎస్ 100 సీట్లు గెలుచుకుంటుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఓటు కోసం మోసం చేస్తోందనే సత్యాన్ని తెలంగాణ ప్రజలు అర్థం చేసుకున్నారని వ్యాఖ్యానించారు. ఖమ్మంలో ప్రత్యేక రాజకీయ సమీకరణాల కారణంగా 2023లో ఆ పార్టీ నష్టపోయిందని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకపోతే ప్రభుత్వాన్ని రద్దు చేసే రీకాల్ వ్యవస్థను రాజ్యాంగంలో చేర్చలేదని, అందుకే తెలంగాణ ప్రజలు మరో మూడేళ్ల పాటు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఓపికగా భరించాల్సి ఉంటుందని ఆయన అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో రాజ్యసభ సభ్యురాలు వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

# కెటిఆర్ వి దిగజారుడు రాజకీయాలు

### నీ మాటలను వెనక్కి తీసుకో : జిల్లా కాంగ్రెస్ నాయకులు శెట్టి



**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్.** ఖమ్మం జిల్లాకి పరామర్శల పేరుతో వచ్చిన కెటిఆర్ పరామర్శలతో సరిపెట్టుకోకుండా గురువారం ఖమ్మంలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో తను మాట్లాడిన మాటలు తనని తన స్థాయిని దిగజార్చుకొని మాట్లాడిన మాటలుగా అందరికి అర్ధమయ్యాయనీ కాంగ్రెస్ సీనియర్ నాయకులు శెట్టి రంగారావు అన్నారు. ప్రశాంతంగా వున్న ఖమ్మం జిల్లాను ఆటవికంగా మార్చిన బి ఆర్ ఎస్ విధానాలను జనాలు మరచిపోలేదు. నేడు కెటిఆర్ మాట్లాడిన అసభ్యమైన మాటలు జనాలు చీదరకొడుతున్నారు. %జష్ట్ర%. మీరు నచ్చక మీ విధానాలు నచ్చక ప్రజలు జిల్లాని మ్నెదలుకొని రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ ను గెలిపించారు. నేడు ఖమ్మం వచ్చి గౌరవ ముఖ్యమంత్రిపై మీరు మాట్లాడిన నీచ పదాలు వెంటనే వెనక్కి తీసుకోవాలి. అవినీతికి తావులేకుండా ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు అభివృద్ధి ధ్యేయంగా ప్రజలలో పని చేస్తున్న తీరు మీకు మీ పక్కన్న కూర్చున్న వారికి కంటగింపుగా వుంది. వెన్నుపోటు గురించి మాట్లాడారు మీ చెల్లెలే చెపుతుంది మీ వెన్నుపోటు విధానం గురించి. ట్యాపింగ్ ల గురించి మీరు చెపుతుంటే మాకు నవ్వు వస్తుంది. ఖమ్మం జిల్లా అభివృద్ధి అంత తమరే చేసినట్లు చెపుతున్నారు. మీరు మరచిపోయిన మీ పక్కన కూర్చున్న ప్రబుద్ధులకి తెలుసు అభివృద్ధిలో ఖమ్మం జిల్లా మరియు ఉమ్మడి ఖమ్మం జిల్లాని ముందు భాగాన వుంచింది తుమ్మల అని అది ఎలా మరచితిరి.. మీరు మరిచిన జనం మరువలేదు.. నేడు జిల్లాలో రఘునాథ పాలెం మండలాన్ని అభివృద్ధి బాటలో ముందు వుంచారు మా మంత్రులు.. సీతారామ ప్రాజెక్టు క్రింద జూలురుపాడు, వైరా రైతుల కళ్లల్లో వెలుగులు నింపారు.. అవినీతికి తావులేని మంత్రులున్న జిల్లా ఇది.. ఏమి చేత కాక మీ అవినీతిని ఒక్కొక్కటి బయటకి తీస్తుంటే తట్టుకోలేక మీరు మాట్లాడుతున్న చాలా కుళ్లు గంపు కంపు కొడుతున్న మీ మాటలను వెంటనే వెనక్కి తీసుకోవాలని జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు శెట్టి రంగారావు కెటిఆర్ ను మరియు వారి ప్రక్కన చేరి బాకాలూదుతున్న బి ఆర్ ఎస్ జిల్లా నాయకులకు సవాల్ విసిరారు. జిల్లా వ్యాపితంగా వున్న కాంగ్రెస్ శ్రేణులు నిన్ను నీవు మాట్లాడిన మాటలను తీవ్రంగా ఖండించబోతున్నారని మేము తలచుకుంటే ఈ జిల్లాలో తిరగ లేరని శెట్టి రంగారావు హెచ్చరించారు.

# మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకునేలా ప్రభుత్వ చేయూత...





మొదటి పేజీ తరువాయి

మహిళల రుణాల రికవరీ 99 శాతం, కొన్నిచోట్ల 100 శాతం ఉందన్నారు. జిల్లాలో 2 లక్షల మంది మహిళలు ఉంటే, స్వయం సహాయక సంఘాల్లో 40 వేల మంది మాత్రమే సభ్యులున్నారని, సంఘాల్లో నమోదు కాని వారందరూ వెంటనే నమోదు అవ్వాలని అన్నారు. రాష్ట్రంలో 22 వేల 5 వందల కోట్లతో 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసుకున్నామని, అర్హులకు ముందుగా మొదటి విడతలో అందజేస్తామన్నారు. నియోజకవర్గానికి 3500 ఇండ్లు మొదటి విడతలో వచ్చినట్లు, గుడిసెల్లో ఉంటున్న వారికి ప్రాధాన్యత ఇచ్చి అందజేస్తామన్నారు. కొత్త రేషన్ కార్డుల జారీ చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, లోన్లు, ఏ ఒక్క సంక్షేమ కార్యక్రమాన్ని ఆపే ప్రసక్తే లేదని, ఈ కార్యక్రమాలు నిరంతర ప్రక్రియ అని అన్నారు. వెలుగుమట్ల అర్బన్ పార్క్ ను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామన్నారు. నగర పరిధిలో 500 ఎకరాల ప్రభుత్వ స్థలం తో వెలుగుమట్ల అర్బన్ పార్క్ జిల్లాకు ఒక మంచి ఆస్తి అని అన్నారు. భవిష్యత్తులో ఇంకా అభివృద్ధి చేసి, ప్రజలు ఒక గంట పార్క్ కు వచ్చి, వాకింగ్ చేస్తే, అన్ని బాధలు మర్చిపోయి, ఆహ్లాదంగా గడిపేలా చర్యలు చేపడతామన్నారు. ఫెన్సింగ్ చేసి, జంతువుల తెచ్చి, పిల్లల ఆట వస్తువుల ఏర్పాటు, ఒకదాని వెంట ఒకటి అన్ని సౌకర్యాలు కల్పించి భవిష్యత్తులో బ్రహ్మ%శీ%డమైన పార్క్ గా, హైదరాబాద్ లోని నెహ్రూ జులాజికల్ పార్క్ కు ప్రజలు వచ్చినట్లు, అర్బన్ పార్క్ ను తీర్చిదిద్దుతామన్నారు. ఖిల్లా రోప్ వే పనులు చేపట్టి, టూరిజం, మునిసిపల్ శాఖల సహకారంతో అభివృద్ధి చేస్తామని, ఖమ్మం ప్రజలు సుఖసంతోషాలతో ఆనందంగా జీవించేలా పరిస్థితులు సృష్టిస్తామని అన్నారు. ఖమ్మం పచ్చగా, పరిశుభ్రంగా, ఆనందంగా ఉండేలా అన్ని చర్యలు చేపడతామని మంత్రి తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిందన్నారు. మహిళల సాధికారతకు ప్రభుత్వం సహకారం అందిస్తున్నదని తెలిపారు. ఆర్టీసీ అద్దె బస్సుల నిర్వహణ, అమ్మ ఆదర్శ పాఠశాల ద్వారా స్వయం సహాయక సంఘాలచే ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల యూనిఫామ్ కొట్టించి, వారికి 5.6 కోట్ల రూపాయలు, వడ్డీ లేని రుణాలు అందించి, అంచెలంచెలుగా మహిళల ఆర్థిక అభివృద్ధి కి చర్యలు చేపట్టిందన్నారు. జిల్లాలో 9 వేల పైచిలుకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణంలో ఉండి, రాష్ట్రంలోనే ఆదర్శంగా ఉన్నామని, ఖమ్మం నియోజకవర్గ పరిధిలో 2700 ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణంలో ఉన్నాయని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి విడతల వారిగా ఇందిరమ్మ ఇండ్లు అందజేస్తామన్నారు. ప్రమాద భీమా, లోన్ భీమా, జిల్లాలో 20 వేల కొత్త రేషన్ కార్డులు, 60 వేల కొత్త సభ్యుల చేర్పు, ఒక్కో సభ్యునికి 6 కిలోల సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామన్నారు. ఖమ్మం నియోజకవర్గ పరిధిలో 3వేల నూతన రేషన్ కార్డుల జారీ జరిగిందని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో రఘునాథపాలెం మండలానికి సంబంధించి 934 సంఘాలలోని 9340 మంది సభ్యులకు 1.18 కోట్లు, ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలోని 2958 సంఘాలలోని 29580 మంది సభ్యులకు 2.81 కోట్లు, ఖమ్మం నియోజకవర్గానికి సంబంధించి మొత్తం 3.99 కోట్ల వడ్డీ లేని రుణాలు, మరణించిన 15 మంది సభ్యులకు రూ. 11.76 లక్షలు లోన్ భీమా మంజూరు చేసి, సంబంధిత సంఘాలకు చెక్కులు, ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను మంత్రి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు, నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, నగర డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, జెడ్పి సిఇఓ దీక్షా రైనా, డిఆర్డీవో సన్యాసయ్య, డిఎం సివిల్ సప్లయీస్ శ్రీలత, హౌజింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, స్థానిక కార్పొరేటర్ రావూరి కరుణ, కార్పొరేటర్లు, మార్కెట్ కమిటీ ఛైర్మన్ లు, అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# మతోన్మాదాన్ని రెచ్చగొడుతున్న బిజెపి, ఆర్ఎస్ఎస్



### సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ కేంద్ర కార్యదర్శి ప్రదీప్ సింగ్ ఠాగూర్ .. రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు

**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్) –** దేశంలో మతోన్మాదాన్ని రెచ్చగొడుతున్న బిజెపి, ఆర్ఎస్ఎస్ మతోన్మాద శక్తుల మూలంగా పెద్ద ఆపద పడిందనీ సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ( ప్రజాపంద) జాతీయ కార్యదర్శి ప్రదీప్ సింగ్ ఠాగూర్ ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం స్థానిక చంద్ర కృష్ణమూర్తి మెమోరియల్ బెస్ట్ భవన్లో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. జాతీయ మీడియాలు, యూనివర్సిటీలు, విభిన్న మతాలు తమ అభిప్రాయాలను వెల్లడిస్తున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం పెడచెవన బెడుతూ ఒకే జాతి, ఒకే దేశం అంటూ మతోన్మాద దేశంగా మార్చే ప్రమాదం ఉన్నదని ఆయన అన్నారు. భారత రాజ్యాంగాన్ని తుంగదొక్కుతూ, ప్రజాస్వామ్య విలువలను మంట గలుపుతున్నారని, అంతేకాకుండా ప్రజాస్వామిక ఉద్యమాలపై ఉక్కు పాదం మోపుతూ స్వేచ్ఛకు భంగం కలిగిస్తూ ఎదురు తిరిగిన వాళ్లను నక్సలైట్లుగా చిత్రీకరించి జైళ్లలో పెడుతున్నారని ఆయన అన్నారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు మాట్లాడుతూ ఆరు గ్యారంటీల అమలులో రాష్ట్ర ప్రభుత్వం విఫలం అయిపోయిందని, నేటి అధికార, ప్రతిపక్ష నాయకులు ఉచ్చరించే విధానాలను చూస్తుంటే ప్రజలు అసహ్యించుకుంటున్నారన్నారు. దీని మూలంగా రాజకీయ విలువలకు విఘాతం కలుగుతుందన్నారు. అధికార పార్టీ రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని అమలు గాని పథకాలను ఎర జూపి ప్రజల ఓట్లు రాబట్టుకోవడానికి ఇప్పటినుండే ప్రయత్నాలు చేస్తున్నారని ఆయన అన్నారు. సీతారామ ప్రాజెక్టు నీటిని ఇల్లందు నియోజకవర్గానికి రప్పించాలని లేనిచో పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమించాల్సి వస్తుందని హెచ్చరించారు. మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య మాట్లాడుతూ టిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు సీతారామ ప్రాజెక్టు నీటి కోసం అఖిలపక్షంతో కలిసి ఉద్యమంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నేడు అధికారం రావడంతో నోరు మెదపటం లేదని గుమ్మడి విమర్శించారు. ప్రాజెక్ట్ రీ డిజైన్ పేరుతో ఇల్లందు, గార్ల ,బయ్యారం, మహబూబాద్ ఏజెన్సీ ప్రాంతాలకు నీళ్లు రాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తుందని అన్నారు. ప్రాజెక్ట్ పాత డిజైన్ ప్రకారమే నిర్మాణం చేసి ప్రాంత ప్రజలకు నీళ్లు అందించాలని లేనిచో పెద్ద ఎత్తున ప్రజలను సమీకరించి ఉద్యమం చేపడుద్దామని గుమ్మడి హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలోసిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పందా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కేజీ రామచంద్ర కీరవా, కే.రమ కేచ్చల రంగారెడ్డి,మాస్ లైన్ ప్రజాపంద రాష్ట్ర నాయకురాలు చంద్ర అరుణ అరుణ, గోకినేపల్లి వెంకటేశ్వర్లు, బుద్ధ బిక్షం, నాయని రాజు, పాయం చిన్న చంద్రన్న, జిల్లా నాయకులు శంకర్, మాచర్ల సత్యం, ఎస్ కే యాకూబ్ షావలి, ఆర్ ఎస్ సి బోస్, వాంకుడోత్ అజయ్, కుర్ర వెంకన్న, పిడిఎస్యు రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృధ్వి, యదల పెల్లి సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటుదాం





### రాష్ట్ర మంత్రి పొంగులేటి, ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి

### క్యాంపు కార్యాలయంలో స్థానిక సంస్థల సన్నాహాక సమావేశం

### కాంగ్రెస్ పార్టీ కొత్తగూడెం ఇన్ చార్జ్‌గా ఎంపీ రఘురాం రెడ్డి నియామకం

**చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్ )** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక స్థానాల్లో గెలిపించుకుని హస్తం పార్టీ సత్తా చాటుదామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని విద్యానగర్ గ్రామపంచాయతీ పరిధిలో గల పొంగులేటి క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ఆళ్ల మురళి, తూము చౌదరి, కోనేరు చిన్ని, పెద్దబాబు, డీసీఎంస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాస్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న, మాజీ జెడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చీకటి కార్తిక్ ఆధ్వర్యంలో కొత్తగూడెం నియోజకవర్గం లోని చుంచుపల్లి, సుజాతనగర్, లక్ష్మీదేవి పల్లి, పాల్వంచ మండలాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో నిర్వహించిన స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశాలకు హాజరై మంత్రి పొంగులేటి, ఎంపీ రఘురాం రెడ్డి ప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీ కొత్తగూడెం నియోజకవర్గ ఇన్ చార్జ్ గా ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డిని నియమించినట్లు మంత్రి పొంగులేటి ప్రకటించగా.. కొత్తగూడెం నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

### రాష్ట్ర ప్రభుత్వ పథకాలను ఇంటింటా వివరించండి..

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలైన ఆరు గ్యారెంటీలు, అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని మంత్రి పొంగులేటి, ఎంపీ రఘురాం రెడ్డి అన్నారు. రైతు రుణమాఫీ, మహిళకు ఉచిత బస్సు ప్రయాణం, సబ్సిడీ గ్యాస్, ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డులు, ఉచిత విద్యుత్, పేదలకు రేషన్ దుకాణాల ద్వారా సన్నబియ్యం సరఫరా..ఇలా మన పథకాలన్నింటినీ ప్రజలకు వివరించి చెప్పాలని కోరారు.

### ఖజానాను లూటీ చేసిన గత ప్రభుత్వం..

పదేళ్లు పాలించిన బీఆర్ ఎస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వ ఖజానాను లూటీ చేసిందని, కుంగిన కాళేశ్వరం, దరిద్రపు ధరణి పేరిట ప్రజల సొమ్మునుదుర్వినియోగం చేశారని అన్నారు. ఇచ్చిన హామీలను నిలుపుకున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని చెప్పారు. అర్హులైన లబ్ధిదారులందరికీ నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లను అందించామని నియోజకవర్గానికి మరో 1,500 ఇందిరమ్మ ఇళ్లను ఇచ్చేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించి ముందుకు సాగుతున్నామని వివరించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదని అన్నారు.

### బీసీలకు 42 శాతం రిజర్వేషన్ చారిత్రాత్మకం

దేశంలో ఎక్కడా లేని విధంగా బీసీ కులగణన చేపట్టి ప్రత్యేక ఆర్డినెన్స్ ద్వారా 42శాతం రిజర్వేషన్ ను అమలు చేసి రాహుల్ గాంధీ ఇచ్చిన హామీని కూడా నెరవేర్చామని రాష్ట్ర మంత్రి పొంగులేటి, ఎంపీ రఘురాం రెడ్డి అన్నారు. కొత్తగూడెంలో కాంగ్రెస్ పార్టీకి తిరుగులేని ఓటు బ్యాంక్ ఉందని, మన సత్తాను చాటి చెబుదామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సుజాతనగర్ మండల అధ్యక్షులు చింతలపూడి రాజశేఖర్, సోసైటీ చైర్మన్ మండే హనుమంతరావు, పైడా రాజేంద్ర ప్రసాద్, లోశెట్టి నాగార్జున, చుంచుపల్లి మండల మాజీ అధ్యక్షులు కున్సోత్ కిషన్, అచ్చా నాగరాజు, లక్ష్మిదేవిపల్లి మండల నాయకులు పూణేం శ్రీనివాస్, ఏనుగుల అర్జున్ రావు, కొల్లు పద్మ, యాసారపు నర్సింహారావు, పాక్స్ వైస్ చైర్మన్ కూచిపూడి జగన్, పాల్వంచ మండల అధ్యక్షులు కొండం వెంకన్న, యర్రంశెట్టి ముత్తయ్య, జాలే జానకి రెడ్డి, రైల్వే, టెలికాం, ఆర్టిఏ కమిటీ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, బోదాసు కనకరాజు, బాదర్ల జోషి, ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్స్ ఎండి రజాక్, పితాంబరం, డీసీసీ మైనారిటీ జిల్లా సెక్రటరీ ఎండి గౌస్ పాషా, స్థానిక ఎన్నికల నేపథ్యంలో వివిధ గ్రామాలకు స్థానిక ఇంచార్జిలుగా నియమితులైన కొత్తగూడెం మున్సిపాలిటీకి చెందిన కాంగ్రెస్ నాయకులు, 4 మండలాల నుండి సమావేశానికి వచ్చిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసి గిరిజనులను అభినందించిన మంత్రి పొంగులేటి




**భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్) -** గిరిజన మహిళలు ఇంటిపట్టునే ఖాళీగా ఉండకుండా స్వసక్తితో జీవనాధారం పెంపొందించుకోవడానికి చిన్న తరహా పరిశ్రమలు నెలకొల్పుకొని ఇంటికి అవసరమైన వస్తువులు తయారు చేసి వాటిని అమ్మకాలు జరుపుకోవడమే కాక ఐటీడీఏ ఎం ఎస్ ఎం ఈ గ్రూప్ మహిళలు తయారు చేసిన మిల్లెట్ బిస్కెట్ల ఘనత లండన్ వరకు చేరుకొని ప్రధాని నోట మన భద్రాచలం పేరు రావడం ఎంతో గొప్ప విషయం అని, మహిళలు తలుచుకుంటే సాధించలేనిది ఏమీ లేదని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, మాచార పౌర సంబంధాల శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఐటీడీఏ ప్రాంగణంలోని గిరిజన భవనంలో నిర్వహించిన ఇందిరమ్మ రేల మహిళా శక్తి సంబరాలు కార్యక్రమం సందర్భంగా వివిధ మహిళా సంఘాలు ఏర్పాటు చేసిన ఫుడ్ స్టాల్స్ ను ఆయన సందర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసి మహిళలు వారే సొంతంగా తయారుచేసిన ఆరు రకాల సబ్బులు షాంపూలు, మిల్లెట్ బిస్కెట్లు, ఇప్పపువ్వు లడ్లు, ఇతర రకాల పచ్చళ్ళు, న్యూట్రి మిక్స్, న్యూట్రి డ్రైమిక్స్, రాగి జావా, జొన్న జావా తయారుచేసి ప్రజలకు సరసమైన ధరలకు అమ్మకాలు జరుపుకోవడానికి అవకాశం ఇచ్చి గిరిజన మహిళలకు ఉపాధి కల్పించడం చాలా సంతోషకరమని ఆయన అన్నారు. వారు తయారు చేసిన వస్తువులు ప్రతి ఒక్కరు కొనుగోలు చేసి వారి జీవన భృతికి తోడ్పాటు అందించాలన్నారు. వారు తయారు చేసే సబ్బులు షాంపూలు వివిధ రకాల ఔషధ గుణాలు కలిగిన వనమూలికలు కలిపి శరీరానికి ఎటువంటి రుగ్మతలు రాకుండా అన్ని పదార్థాలు సమపాలల్లో కలిపి తయారు చేస్తారని అటువంటి ఔషధ గుణాలు కలిగిన వస్తువులు ఇంటిల్లిపాది వాడి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఆయన అన్నారు. భద్రాద్రి శ్రీరామ జాయింట్ లీయబిలిటీ మహిళా గ్రూపు సభ్యులు, శ్రీ ముత్యాలమ్మ జాయింట్ లియాబిలిటీ మహిళాగ్రూప్ సభ్యులు, ఓం శక్తి మహిళా ప్రొడక్ట్స్, భద్రాద్రి మిల్లెట్, లక్ష్మీ గణపతి, దమ్మక్క జాయింట్ లియాబిలిటీ గ్రూప్ సభ్యులు రాగి, సజ్జలు, కొర్రలు, ఇతర న్యూట్రిషన్ పదార్థాలతో తయారు చేసే మిల్లెట్ బిస్కెట్లు, ఇప్పపువ్వు లడ్డూలు, మునగ, కరివేపాకు కారంపొడి, మామిడికాయ, గోంగూర పచ్చళ్ళు అమ్మకాలు జరుపు కుంటున్నారని, వీరు అమ్మకాలు జరుపుకోవడానికి దేవస్థానం ప్రాంగణం, జిల్లా కలెక్టరేట్ కార్యాలయం, ఐటీడీఏ కార్యాలయం అవకాశం ఇవ్వడమే కాక వీరికి మార్కెట్ సౌకర్యం కల్పించడానికి కృషిచేసిన ఐటీడీఏ పీవో కు అభినందిస్తున్నట్లు ఆయన అన్నారు.అనంతరం వారు తయారు చేసిన సబ్బులు షాంపూలు ఇతర వస్తువులు, మిల్లెట్ బిస్కెట్లు, ఇప్పపు లడ్లు మహిళలు మంత్రివర్యులకు అందించారు.ఈ కార్యక్రమంలో గ్రూప్ మహిళలు వెంకటలక్ష్మి, సమ్మక్క, లలిత, సున్నం ఈశ్వరి,సున్నం స్వాతి,వసుంధర, జగ్గా కుమారి, సుధారాణి, తదితరులు పాల్గొన్నారు.

## రైస్ మిల్లర్లు ట్రేడింగ్ లైసెన్స్ పునరుద్ధరించుకోవాలి

### ఏఎంసీ చైర్మన్ బానోత్ రాంబాబు

### రైస్ మిల్లర్ల యాజమానులతో ఏఎంసీ చైర్మన్ సమీక్ష సమావేశం



**ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్)-** రైస్ మిల్లర్ల యజమానులు ట్రేడింగ్, ప్రాసెసింగ్ కు సంబంధించి తప్పనిసరిగా మార్కెట్ నుండీ లైసెన్స్ పునరుద్ధరించుకోవాలని ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రాంబాబు అన్నారు. ఈ మేరకు మిల్లర్ యజమానలతో స్థానిక మార్కెట్ కార్యాలయంలో శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా చైర్మన్ రాంబాబు మాట్లాడుతూ రైస్ మిల్లులకు ట్రేడింగ్, ప్రాసెసింగ్ కు సంబంధించి తప్పనిసరిగా మార్కెట్ నుండి లైసెన్స్ పునర్ధరించుకొవాలనీ అధేవిధంగా మార్కెట్ కమిటికి ఆదాయం చేకూర్చేందుకు మిల్లర్లు సహకరించాలని సూచించారు. ఈ సమావేశంలో మార్కెట్ కార్యదర్శి సుచిత్ర, సూపర్వైజర్ శ్రీనివాస్, రైస్ మిల్లర్ల యాజమనులు తదితరులు పాల్గోన్నారు.

## సింగరేణి డైరెక్టర్ (పా) గౌతంని కలిసిన ఎమ్మెల్యే కోరం కనకయ్య

### ఇల్లందు ఏరియా అభివృద్ధికి చేయూతను అందించండి

### సింగరేణి డైరెక్టరుకు విన్నవించిన ఎమ్మెల్యే కోరం




**ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్)-** సింగరేణి సంస్థ డైరెక్టర్(పా) గౌతంను ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు ఎమ్మెల్యే కోరం కనకయ్య శుక్రవారం సింగరేణి ప్రధాన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ క్రమంలో ఇల్లందు ఏరియా సమస్యలను తక్షణమే పరిష్కరించాలని పలు సమస్యలపై డైరెక్టరుతో ఎమ్మెల్యే కనకయ్య చర్చించారు. ముఖ్యంగా ఇల్లందు ఏరియా నుండి బొగ్గురవాణా పెంచాలని, రవాణా సంఖ్య తక్కువగా ఉండటంతో లారీ యజమానులు అనేక ఇబ్బందులు పడుతున్నారని లారీ యజమానుల సమస్యలను పరిగణనలోకి తీసుకోని వీలైనంత త్వరగా పరిష్కరించరించాలని ఎమ్మెల్యే కోరారు. అదేవిధంగా ఇల్లందు ఏరియాలోని పలుసమస్యలను డైరెక్టర్ దృష్టికి ఎమ్మెల్యే తీసుకెళ్లగా సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని డైరెక్టర్ హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ ఇల్లందు ఏరియా ఉపాధ్యక్షులు జే.వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు మడుగు సాంబమూర్తి, చిట్టిబాబు, జేకే పిట్ సెక్రటరీ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## రేగా కాంతారావు మాతృమూర్తి చిత్రపటానికి నివాళులర్పించిన కేటీఆర్

### కేటీఆర్‌తో కలిసి రేగా కుటుంబాన్ని పరామర్శించిన కాపు సీతాలక్ష్మి



**మణుగూరు,సూర్య (మేజర్ న్యూస్)-** పినపాక మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు మాతృమూర్తి రేగా నరసమ్మ ఇటీవల మరణించిన విషయం విధితమే. శుక్రవారం బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నరసమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కేటీఆర్‌తో కలిసి కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి నివాళులు అర్పించారు.అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగాల రాజేందర్, కొత్తగూడెం మున్సిపాలిటీ తాజా మాజీ కౌన్సిలర్లు ప్రసాద్, బండారి రుక్మాంగధర్, లక్ష్మీదేవి పల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కొట్టి వెంకటేశ్వర్లు, ఖాజా భక్ష్, రామిళ్ళ మధు, పూర్ణచందర్, నాగరాజు, అమన్ తదితరులు పాల్గొన్నారు.

## కూరగాయల మార్కెట్ రిటైల్ వ్యాపారస్తుల ఆత్మీయ సమ్మేళనం




**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్ :** ఖమ నగర కూరగాయల మార్కెట్లో నెలకొన్న సమస్యలు పరిష్కారానికి తన వంతుగా కృషి చేస్తానని కాంగ్రెస్ నాయకులు కార్పొరేటర్ రాపర్తి శరత్ అన్నారు. కూరగాయల మార్కెట్ రిటైల్ వ్యాపారస్తుల సంఘం అధ్యక్షులు, ఐఎన్ టియుసి నగర ఉపాధ్యక్షులు ఎం.డి ఫజల్ ఆధ్వర్యంలో గురువారం నగర కూరగాయల వ్యాపారుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నగర అధ్యక్షులు నరాల నరేష్ మోహన్ నాయుడు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా ఎ ఎం సీ ఛైర్మెన్, వైస్ చైర్మన్, యర్రగర్ల హనుమంతరావు, తల్లాడ రమేష్, కార్పొరేటర్ రాపర్తి శరత్, జిల్లా అధ్యక్షులు కొత్త సీతారాములు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాధు రమేష్ రెడ్డి, కమర్తపు మురళి, అష్రీఫ్ మొహమూద్ కార్పొరేటర్ రాపర్తి శరత్, బాణాల లక్ష్మణ్, ఆటో యూనియన్ జిల్లా నాయకులు పాల్వంచ కృష్ణ, వ్యవసాయ మార్కెట్ సెక్రటరీ ఆంజనేయులు, మిషన్ భగీరథ అధ్యక్షులు తలారి రాములు తదితరులు పాల్గొన్నారు.



వచ్చిన ముఖ్య అతిథులకు గజమాలతో సన్మానం చేసి ఘనంగా సత్కరించినారు. ఈ కార్యక్రమంలో కూరగాయల మార్కెట్ సమస్యలు వారికి కావాల్సిన సదుపాయాలను ఏర్పాటుకు అధికారుల కు ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేసిన మార్కెట్ కమిటీ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు

## వైరా బీఆర్ఎస్ పగ్గాలను మదన్‌లాల్ సతీమణికి తప్పనిసరిగా ఇవ్వాలి..

### కేటీఆర్ కు వివరించిన మైనార్టీ సెల్ నేత జిల్లా మండలం ఎస్ కే గౌసుద్దీన్....



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్ :** సింగరేణి(కారేపల్లి జూలై 18)సింగరేణి మండల జిల్లా మైనార్టీ నాయకుడు ఎస్కే గౌసిద్ధి శుక్రవారం కేటీఆర్ ని కలుసుకుని వైరా నియోజవర్గ బీఆర్ఎస్ పగ్గాలను దివంగత వైరా మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్‌లాల్ సతీమణి బానోత్ మంజుల కు ఇవ్వాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు ఆ పార్టీ శ్రేణులు వినతిపత్రాన్ని అందజేశారు. శుక్రవారం మదన్‌లాల్ ఇంటికి వచ్చి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించిన కేటీఆర్‌ను బీఆర్ఎస్ మైనార్టీ సెల్ జిల్లా నాయకులు ఎస్కె.గౌసుద్దీన్ కోరారు. కేటీఆర్‌కు వైరాలో పార్టీ పరిస్థితిని వివరించినట్లు గౌసుద్దీన్ తెలిపారు. బీఆర్ఎస్ బలంగా ఉన్నప్పటికీ కొంతమంది మదన్ లాల్ కు వ్యతిరేకంగా పనిచేసిన ఓడిరచారని తెలిపారు. దివంగత నేత బానోత్ మదన్‌లాల్ పార్టీ కోసం, కార్యకర్తల కోసం అహర్నిశలు కష్టపడ్డారని,కార్యకర్తలను కాపాడుకోవటానికి వారి వెంటే ఉన్నారని వివరించినట్లు తెలిపారు. వైరా నియోజకవర్గంలో బీఆర్ఎస్ శక్తివంతంగా ఉండాలంటే మదన్‌లాల్ సతీమణి బానోత్ మంజులకు నియోజకవర్గ బాధ్యతలను అప్పజెప్పాలని ఆయన కోరినట్లు గౌసుద్దీన్ తెలిపారు.

## డ్రాగన్ ఫ్రూట్స్‌తో అధిక లాభాలు!

### జిల్లా డి ఆర్ డి ఏ అడిషనల్ పీడీ శిరీష



**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్ :** డ్రాగన్ ఫ్రూట్స్ తోటల సాగుతో రైతులు అధిక లాభాలు పొందాలని జిల్లా డి ఆర్ డి ఏ అడిషనల్ పీడీ శిరీష అన్నారు. గురువారం మండలంలోని కొత్త లింగాలలోని రైతు నాగేశ్వరరావు సాగు చేస్తున్న డ్రాగన్ ఫ్రూట్ తోటను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు ఒకే పంట సాగు చేయకుండా పంట మార్పిడి విధానాన్ని నిరంతరం పాటించాలని కోరారు. రైతులు హార్టికల్చర్ ద్వారా పండ్ల తోటలు సాగు చేయాలని అధిక లాభాలు గడించాలని ప్రభుత్వం ద్వారా సబ్సిడీ ప్రోత్సాహం పొందాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ సూపర్వైజర్ విజయలక్ష్మి, ఏపీఓ శ్రీరాణి ఈసీ వెంకటేశ్వర్లు టిఏ బావ్ సింగ్ పాల్గొన్నారు.

## జమలాపురం,బనిగండ్లపాడు పాఠశాలలను సందర్శించిన అసిస్టెంట్ కలెక్టర్ శ్రీజ







**ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :** -మండల పరిధిలోని జమలాపురం,బనిగండ్లపాడు ఉన్నత పాఠశాలలను అసిస్టెంట్ కలెక్టర్(లోకల్ బాడీ) శ్రీజ శుక్రవారం సందర్శించారు. రెండు పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న వసతులను విద్యా బోధన ప్రక్రియను పరిశీలించారు. జమలాపురం, బనిగండ్లపాడు పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులు,గ్రామస్తులు తమ పాఠశాలలో విద్యార్థులకు హాస్టల్ వసతి ఏర్పాటు చేయాలని,పాఠశాలకు కండ్రిక,బంజర నుండి వచ్చే విద్యార్థులకు బస్ సౌకర్యం ఏర్పాటు చేయాలని,పాఠశాలకు వచ్చే విద్యార్థులకు పై కోతులు దాడి చేస్తున్నాయని అసిస్టెంట్ కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. జమలాపురం పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులతో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థుల అడ్మిషన్స్ ను పెంచిన సందర్భంగా తల్లిదండ్రులు, గ్రామస్తులను, ఉపాధ్యాయులను అభినందించారు. జమలాపురం పాఠశాల అప్ గ్రేడ్ అయినందువలన ఉన్న పాఠశాలనే అన్ని విధాలుగా అభివృద్ధి పరిచే విధంగా ప్రభుత్వం ఆలోచన చేస్తుందని తెలిపారు. పాఠశాల అప్గ్రేడ్ అయినందున ప్రభుత్వం నిధులను అందిస్తుందని వాటిని అంశాలవారీగా ఖర్చు చేయాల్సి ఉంటుందని తెలిపారు. పాఠశాలలో ఉన్న సమస్యలను ప్రాధాన్యతాపరంగా అదనపు తరగతి గదుల నిర్మాణం మంచినీటి సౌకర్యం మరుగుదొడ్ల ఏర్పాటు ఇలా పాఠశాలలో విద్యార్థులకు అవసరమే అన్ని సదుపాయాలు ఏర్పాటుకు ప్రభుత్వం అందించే నిధుల ద్వారా నిర్మాణాలు చేపట్టానికి అవకాశం ఉంటుందన్నారు. ప్రభుత్వం అందించే నిధులతో ఒక్కోసారి ఒక్కో నిర్మాణం చేసుకునే విధంగా ఆలోచన చేయాలన్నారు. ఫేస్1, ఫేస్2 అనే తేడా లేదని పాఠశాలల వసతుల అవసరాల ఆధారంగా నిధులు మంజూరుకు ప్రాధాన్యత ఉంటుందన్నారు. అనంతరం అసిస్టెంట్ కలెక్టర్ శ్రీజ జమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయాన్ని దర్శించుకున్నారు. ఆలయ సిబ్బంది,అర్చకులు ఆలయ మర్యాదలతో ఆమెకు స్వామివారి సన్నిధిలో పూజలు నిర్వహించి తీర్థప్రసాదా లను అందించి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యాశాఖ ఈఈ డి విన్సెంట్,విద్యాశాఖ ప్లానింగ్ కోఆర్డినేటర్ రామకృష్ణ, మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు,తహసిల్దార్ మన్నె.ఉషా శారద,ఎంపీడీవో బి సురేంద్ర నాయక్,ఎంపీ ఓ శ్రీలక్ష్మి,ఎంఈఓ బి.మురళి మోహన రావు,ఏపీఎం నాగరాజు, ప్రధానోపాధ్యాయులు రంగారెడ్డి, నాగులంచ జ్యోతిశ్రీ, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రవికుమార్, బీసీ కాలనీ ప్రధానోపాధ్యాయులు జంగా గురునాథరెడ్డి, మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ యన్నం.పిచ్చిరెడ్డి, మాజీ సర్పంచ్ జంగా పుల్లారెడ్డి, పెద్ద గోపవరం.సొసైటీ అధ్యక్షులు శీలం అక్కిరెడ్డి, మాజీ సొసైటీ చైర్మన్ యన్నం సత్యనారాయణ రెడ్డి, మాజీ ఎంపీటీసీ నీలం రవికుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## జే.వి.ఆర్ సింగరేణి ఉపరితల ఘనిని సందర్శించిన గౌతమ్ పొట్రు



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్ :** స్థానిక జలగం వెంగళరావు సింగరేణి ఉపరితల గనిని సంస్థ డైరెక్టర్ (పా) గా నూతనంగా నియమితులైన గౌతమ్ పొట్రు (ఐ.ఏ.ఎస్) సందర్శించారు. ఈ సందర్భంగా సింగరేణి కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ షాలోమ్ రాజు గౌతమ్ ను సాదరంగా ఆహ్వానించి శాలువాతో సత్కరించారు. కొత్తగూడెం ఏరియా సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ అభి తో కలిసి జే.వి.ఆర్ ఓ.సి సెక్యూరిటీ యాక్టింగ్ జూనియర్ ఇన్స్పెక్టర్ విజయేందర్ డైరెక్టర్ కు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జే.వి.ఆర్, కిష్టారం గనులను సందర్శించిన ఆయన అధికారులకు పలు సూచన ఇచ్చారు. రక్షణతో కూడిన ఉత్పత్తులు సాధించాలని సత్తుపల్లి జలగం వెంగళరావు గనికి ఇచ్చిన ఉత్పత్తి లక్ష్యాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.

## విద్యార్థులకు తోడుగా మీరు ఉండండి





### మీ తోడుగా మేముంటాం

### విద్య కు మొదటి ప్రాధాన్యం ఇస్తున్నాము.

### మండల ప్రదాన ఉపాధ్యాయులతో సమావేశం లోఎమ్మెల్యే మట్ట దంపతులు.

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్ :** శుక్రవారం నాడు స్థానిక జ్యోతి నిలయం స్కూల్ లో సత్తుపల్లి ఎంఈఓ రాజేశ్వర్ రావు ఆధ్వర్యంలో సత్తుపల్లి మండల ప్రధాన ఉపాధ్యాయులతో జ్యోతి నిలయం స్కూల్ లో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మట్ట రాగమయి దయానంద్ , రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే దంపతులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వ అభివృద్ధి లో విద్యావంతులు, ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు కూడా భాగస్వామ్యం కావాలి అని సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే గా మేము గెలిచిన నాటి నుండి ఈనాటి వరకు కూడా మేము ఈ నియోజకవర్గం విద్య కు మొదటి ప్రాధాన్యం ఇస్తున్నాము అని ఈ ఖమ్మం జిల్లా లో సత్తుపల్లి నియోజకవర్గం ను 10 వ తరగతి ఉత్తీర్ణత లో అగ్ర గ్రామీ నియోజకవర్గం గా సత్తుపల్లి ని నిలబెట్టినందుకు ప్రతి ప్రభుత్వ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులకు, ఉపాధ్యాయులకు మా తరుపున ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత రెడ్డి ఆధ్వర్యంలో ఈ తెలంగాణ రాష్ట్రంలో స్కూల్స్ తెరిచిన మొదటి రోజే పాఠశాల చిన్నారులకు స్కూల్ బ్యాగులు యూనిఫామ్ లు పుస్తకాలు అందించడమే కాకుండా ప్రభుత్వ హాస్టల్లో డైట్ చార్జీలు పెంచి విద్యార్థినీ విద్యార్థులకు ఆరోగ్యకరమైన భోజనం అందించే ఘనత ఒక్క కాంగ్రెస్ ప్రభుత్వం దే అని తెలియజేశారు .పాఠశాల చిన్నారులను బావి భారత పౌరులుగా తీర్చిదిద్దించడంలో తల్లిదండ్రుల తర్వాత ఆ బాధ్యత గురువులదే అని, గురువులన్న , చదువు అంటే మాకు ఎంతో ఇష్టమని అందుకే మేము విద్యకు సత్తుపల్లి నియోజకవర్గంలో మొదటి ప్రాధాన్యత ఇస్తున్నామని తెలియజేశారు. ఈ సత్తుపల్లి నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాల,హాస్టల్ ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తూ ఉంటామని, మీ ప్రధాన ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు సమస్యలు కూడా తెలుసుకొని ప్రభుత్వానికి తెలియజేస్తామని, స్థానిక సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యేగా మీ అందరి సమస్యలు మా సమస్యలుగా భావించి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సమస్య పరిష్కారం చేస్తామని ఇంకా మీ ప్రభుత్వ పాఠశాల లో గొప్ప గొప్ప ఉత్తీర్ణత ర్యాంకులు సాధించాలని ఉపాధ్యాయులను కోరారు. అనంతరం 10 వ తరగతిలో ఉత్తీర్ణత సాధించిన ప్రభుత్వ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించినారు మట్టా దంపతులు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమం లో సత్తుపల్లి మండలం ఏం ఈ ఓ రాజేశ్వర్ రావు, సత్తుపల్లి మండలం అన్ని ప్రభుత్వ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సీతారామ జలాల నీటిని విడుదల చేసిన ఎమ్మెల్యే మట్ట దంపతులు



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్ :** సీతారామ ప్రాజెక్ట్ ద్వారా గోదావరి, కృష్ణ జలాల అనుసంధానం నీటిని వేంసూరు మండలం, కుంచపర్తి గ్రామ రెగ్యులేటర్ వద్ద రైతు సోదరులతో కలిసి ఎమ్మెల్యే రాగమయి దయానంద్ , డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ కలిసి నీటిని విడుదల చేసినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీతారామ ప్రాజెక్ట్ సాకార కల నెరవేర్చిన భగీరదుడు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరావు అని సీతారామ ప్రాజెక్ట్ నీటితో రైతుల కాళ్ళు కడుగుతాం అని మాట ఇచ్చి నెరవేర్చిన మహా నాయకుడు మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరావు అని సీతారామ ప్రాజెక్ట్ పూర్తి కి సహకరించి, రైతు నీటి కష్టాలు తీరుస్తున్న రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కి, ఉప ముఖ్య మంత్రి బట్టి కి, రాష్ట్ర మంత్రివర్యులు తుమ్మల కి, శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి రైతుల అందరి తరుపున ప్రత్యేక ధన్యవాదములు, కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని డాక్టర్ మట్టా దంపతులు అన్నారు. మన జిల్లా నుండి ముగ్గురు మంత్రులు ఉండటం మన అందరి అదృష్టం అని త్వరలో రానున్న స్థానిక ఎన్నికల్లో ఎటువంటి వర్గ విబేధాలు లేకుండా కాంగ్రెస్ అభ్యర్థి ని ఎన్నుకొని భారీ మెజారిటీ తో గెలిపించు కోవాలి అని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు తెలియజేసారు. ఈ కార్యక్రమం లో వేంసూరు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, వేంసూరు మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, వేంసూరు మండలం రైతు సోదరులు పాల్గొన్నారు.

## వైరా మున్సిపాలిటీలో 01, 04,12 వ వార్డుల్లో ఇందిరమ్మ ఇండ్లకు శంకుస్థాపన చేసిన: ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్





**వైరా సూర్య మేజర్ న్యూస్ :** వైరా మున్సిపాలిటీ పరిధిలో 01, 04,12 వ వార్డుల్లో ఇందిరమ్మ ఇండ్లకు శంకుస్థాపన చేసి బట్టలు పెట్టిన శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యంలో పేద ప్రజలకు ఇల్లు నిర్మించాలని సంకల్పంతో శుక్రవారం వైరా మున్సిపాలిటీ పరిధిలోని దాదాపుగా 500 ఇల్లు మంజూరు చేసి ఈరోజు శంకుస్థాపన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది ఇది చాలా శుభ పరిణామం చాలా ఆనందంగా కూడా ఉంది ఈ రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారు ప్రభుత్వంలో ప్రతి పేదవాడి సొంతంటి కల నెరవేరాలనే ఉద్దేశంతో ఈనాడు ఇందిరమ్మ ఇండ్లు కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున తీసుకొని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు కట్టించి 5 లక్షల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం ముందుందని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేకమైన కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలుపుతూ ఏ ఒక్కరు అధైర్య పడొద్దు అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని ఈ సందర్భంగా హామీ ఇస్తున్నాను... అదేవిధంగా రాష్ట్రప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక సంక్షేమ పథకాలను అమలుపరుస్తూ సుస్థిరమైన పాలనను అందిస్తున్న కాంగ్రెస్ పార్టీని రాబోయే స్థానిక ఎన్నికల్లో ఆశీర్వదించాలని మీ అందరినీ మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, టిపిసిసి కార్యదర్శి కట్ల రంగారావు, మాజీ మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్, బోళ్ళ గంగారావు పమ్మి అశోక్, దర్నా రాజశేఖర్, మిట్టపల్లి నాగి, పాలేటి నరసింహారావు, కొప్పురావూరి శబరినాథ్, గుడిపూడి సురేష్, కట్ల నాగరాజు, కమభంపాటి సత్యనారాయణ, దురిశెట్టి నరసింహారావు, ముత్యాల కోటి, కురిశెట్టి వెంకటేశ్వర్లు(నడిపి), ఖమ్మం మీరా, రేచర్ల నాగేశ్వరావు, మోరు శ్రీకాంత్, అధికారులు మున్సిపాలిటీ కమిషన్ చింత వేణు, హౌసింగ్ డిఈ,ఎఈ. లుపాల్గొన్నారు.

## గోదావరి నీరు అందించడం తుమ్మల జీవితాశయం



### రైతుల ఆనందాన్ని పంచుకోవడం సంతోషకరం
### ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్ :** గోదావరి జలాలను కృష్ణా జలాలకు అనుసంధానం చేసి సీతారామ ప్రాజెక్టు ద్వారా నీరు అందించడం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జీవిత ఆశయమని సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మట్టరాగమయి దయానంద్ అన్నారు. పెనుబల్లి మండలం వియ్యం బంజర్ ఎన్ఎస్పి కాలువలో ప్రవహిస్తున్న గోదావరి జలాలకు శుక్రవారం రాష్ట్ర నేత డాక్టర్ మట్ట దయానందతో కలిసి ఎమ్మెల్యే రాగమయి గోదారమ్మకు జల పూజ చేశారు. అపర భగీరథుడు మంత్రి తుమ్మల నాగేశ్వరావు చిత్రపటానికి రైతులతో కలిసి పుష్పాభిషేకం పాలాభిషేకం చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాగమయి మాట్లాడుతూ వర్షాలు కురవక నారుమల్లు పంట పొలాలు ఎండిపోతున్న తరుణంలో సరైన సమయంలో గోదావరి జలాలను విడుదల చేయడం పట్ల రైతులతో కలిసి ఆనందం పంచుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. సత్తుపల్లి నియోజకవర్గంలో సీతారామ ప్రాజెక్టు ద్వారా గోదావరి నీటిని రైతులకు అందించాలన్న మంత్రి తుమ్మల చిరకాల వాంఛ, జీవిత ఆశయమని అన్నారు. నియోజకవర్గంలో గోదావరి నీటిని పారించి నియోజకవర్గ రైతుల గుండెల్లో తుమ్మల స్థిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. ఈ సందర్భంగా ఆయనకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఇందుకు సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డికి, మంత్రి పొంగులేటి కి, ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పంది వెంకటేశ్వరావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమరాజు సీతారామారావు, చీకటి రామారావు, చీకటి చిన్న నరసింహారావు, పొట్లపల్లి వెంకటేశ్వరావు, గూడూరు మాధవరెడ్డి, పసుమర్తి విశ్వనాథ్, ఈడ కమలాకర్, బొర్రా కోటేశ్వరావు, ఆ చంటి శ్రీను, గోగినేని రమేష్, వంగా దామోదర్, శీలం వెంకటేశ్వర్ రెడ్డి, మేక తోటి కాంతయ్య, మిట్టపల్లి కిరణ్ కుమార్, భూక్య ప్రసాద్, వంకాయలపాటి పవన్ కుమార్, దూదిపాళ్ళ ప్రసాద్, కావిటి సత్యనారాయణ, కావిటి శ్రీను, కర్రి కమలాకర్, మల్లెల రాజా, వేముల కృష్ణయ్య, గోదా చెన్నారావు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## ఎరువుల కృత్రిమ కొరత సృష్టిస్తే చర్యలు

### ఎరువుల దుకాణాలు తనిఖీ చేసిన ఏడిఏ ఎస్. విజయ్ చంద్ర







**మధిర, సూర్య మేజర్ న్యూస్ :** ఎరువులు, విత్తనాల కృత్రిమ కొరత సృష్టించినా, అధిక ధరలకు విక్రయించినా కఠిన చర్యలు తీసుకుంటామని మధిర వ్యవసాయ శాఖ ఏడీఏ విజయ్ చంద్ర హెచ్చరించారు. శుక్రవారం మండల పరిధిలో మధిర, మడుపల్లి, నిదానపురం, సిద్దినేనిగూడెం గ్రామాల్లో పలు ఎరువుల దుకాణాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఎరువుల విక్రయాలకు ఈ-పాస్ యంత్రం ద్వారా బిల్లులు చెల్లించాలన్నారు. స్టాక్ రిజిస్టర్, ఫార్మర్ సేల్ రిజిస్టర్ ,బిల్ బుక్, ఇన్వాయిస్ లను పరిశీలించారు. స్టాక్ బోర్డ్ తప్పనిసరిగా ప్రతిరోజు అప్డేట్ చేయాలని మరియు రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. నిబంధనలు పాటించి నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులు విక్రయించాలన్నారు. ప్రతీ కొనుగోలుకు రైతులు తప్పని సరిగా రశీదులు తీసుకోవాలన్నారు. వ్యాపారులు క్రమం తప్పకుండా లైసెన్స్‌లను రెన్యూవల్ చేసుకోవాలని తెలిపారు .

## ఆదరణ ఫౌండేషన్‌లా పుట్టినరోజు సందర్భంగా అన్నదానం





**మధిర సూర్య మేజర్ న్యూస్ :** మధిర పట్టణం సుశీల డిగ్రీ కాలేజ్ రోడ్ లోని ఆదరణ సేవ ఫౌండేషన్ నందు చారుగుండ్ల విజయ్ పుట్టినరోజు సందర్భంగా వృద్ధులకి మతిస్థిమితం లేని వారికి పండ్లు స్వీట్లు పంచి అన్నదాన ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నిస్సి భోజనం అందజేసిన కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు విజయ్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఎల్లప్పుడూ ఆనందంగా ఉండాలని భగవంతుని కోరుకున్నారు.

## కాస్రాజ్ గూడెం స్కూల్ వసతులు పరిశీలించిన ఎంఈఓ.





**ఖమ్మం రూరల్ సూర్య మెజర్ న్యూస్ :** ఖమ్మం రూరల్ మండలంలో కాసురాజ్ గూడెం స్కూల్ లో పిల్లలు ఎలా చదువుతున్నారు ఇంగ్లీష్ టీచర్ అడిగి తెలుసుకున్నారు ఎంఈఓ, ఎంఈఓ నలుగురు పిల్లలతోటి చదివించి మంచిగా చదువుతున్నారా లేదా వాళ్ల మార్క్స్ తెలుసుకొని వాళ్ళని బాగా చదివించమని ఇంగ్లీష్ టీచర్ కి చెప్పడం జరిగింది. డల్ గా ఉన్న స్టూడెంట్స్ ని ప్రోత్సహించి చదివించి వాళ్ళని అభివృద్ధి తీసుకురావాలని సూచించారు. కాస్రాజ్ గూడెం స్కూల్ ఫస్ట్ క్లాస్ నుంచి ఏడో తరగతి వరకు ఉంది. ఈ స్కూల్లో 30 మంది పిల్లలు ఉన్నారు. ఈ సందర్భంగా పిల్లలందరూ బాగా చదువుకుని మంచి పేరు తెచ్చుకోవాలని ఎంఈఓ శ్రీనివాస్ సూచించారు.

# తుమ్మల చొరవతో మండలానికి గోదావరి జలాల



**వేంసూరు సూర్య మేజర్ న్యూస్ :** గోదావరి జలాలను కృష్ణా జలాలకు అనుసంధానం చేసి సీతారామ ప్రాజెక్టు ద్వారా నీరు అందించడం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జీవిత లక్ష్యం సత్తుపల్లి శాసనసభ్యులు మట్ట రాగమయి దయానంద్ అన్నారు. కుంచ పర్తి గ్రామంలో ఎన్ఎస్పి కాలువలో లాకుల వద్ద ప్రవహిస్తున్న గోదావరి జలాలకు శుక్రవారం ఎమ్మెల్యే రాగమయి దయానంద గోదారమ్మకు జల పూజ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మట్టా దయానంద్ వెల్ది జగన్ మోహన్ రావు గొర్ల సంజీవరెడ్డి మహమ్మద్ పైజుద్దీన్ బొమ్మన బోయిన వెంకటేశ్వరరావు కాసర చంద్రశేఖర్ రెడ్డి కరుణాకర్ రెడ్డి గడివర్తి శీనుద

# మేకలతండా గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లకు పట్టాల పంపిణి ..

### మాటకు కట్టుబడిన కాంగ్రెస్ ప్రభుత్వం - కాంగ్రెస్ నాయకుడు రాంమ్మూర్తినాయక్



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్ :** సింగరేణి(కారేపల్లి జూలై 18)మండలం దుబ్బతండా గ్రామపంచాయతీలో శుక్రవారం ఇందిరమ్మ ఇండ్ల పట్టాలను పంపిణి చేశారు. ఇండ్ల పట్టాలను ఇంచార్జ్ ఎంపీడీవో మల్లెల రవీంద్రప్రసాద్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బానోత్ రాంమ్మూర్తి నాయక్ లు లబ్ధిదారులకు అందజేశారు. పంచాయతీలో 25 మంది పేదలకు పట్టాలను పంపిణి జరిగింది. ఈసందర్బంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బానోత్ రాంమ్మూర్తినాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల గురించి ఆలోచించి ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని తీసుకవచ్చిందన్నారు. మాటకు కట్టుబడి విడుతల వారిగా పేదలకు ఇండ్ల మంజూరు చేస్తూ ప్రభుత్వం ముందడుకు వేస్తుందన్నారు. పదేండ్లు ఏండ్లుగా ఇండ్ల కోసం ఎదురుచూస్తున్న పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇండ్లు ఇచ్చి వారి కలలు సాకారం చేసిందన్నారు. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రఘు, మాజీ ఎంపీటీసీ బానోత్ రమేష్, కాంగ్రెస్ నాయకులు బానోత్ సంతోష్,గుగులోత్ రవీందర్, భూక్యా శ్రీకాంత్, భూక్య కబీర్, రామ, బాష్కు భూక్యా కుమార్, బానోత్ రవి తదితరులు పాల్గొన్నారు.

# పోడుదారులపై దాడులు చేసి అక్రమకేసులు

### అటవీ అధికారుల తీరుపై ఎఫ్డీవో పిర్యాదు ..



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్ :** సింగరేణి(కారేపల్లి జూలై 18)మండలం మాణిక్యారరావ్రబోడు ఊటవాగు ప్లాంటేషన్ పోడు వివాదంలో ఫారెస్టు అధికారులు పేదలపై దాడులు చేయటమే కాక అక్రమంగా కేసులు బనాయించారని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆక్షేపించింది. దీనికి సంబంధించి శుక్రవారం ఫారెస్టు డివిజనల్ అధికారి వెంకట్నాయక్కు వ్యకాస నాయకులు వినతిపత్రాన్ని అందజేశారు. ఐదేండ్లుగా ప్లాంటేషన్ పోడు వివాదం నడుస్తుందని, ప్లాంటేషన్పోడుకు ప్రత్యామ్నాయంగా సగం పోడు భూమి ఇస్తామని ఒప్పందంతో పోడుదారులు ప్లాంటేషన్కు ఒప్పుకున్నారని ఎఫ్డీవోకు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నం వెంకటేశ్వర్లు, అధ్యక్షులు మెరుగు సత్యనారాయణ లు వివరించారు. ఒప్పందాన్ని అమలు చేయకుండా ప్లాంటేషన్పై హక్కు కల్పించకుండా పేదలను స్థానిక ఫారెస్టు అధికారులు ఇబ్బందులకు గురి చేస్తున్నారని వారు తెలిపారు. గురువారం చర్చలకు పిలిచి పోడుదారులను రెచ్చగొట్టి వివాదాన్ని తెరలేపారన్నారు. చర్చలకు వెళ్ళిన ఘర్షణను ఆపిన నాయకులపైన కేసులు పెట్టటం ఎంతవరకు సబబు అని అన్నారు. ప్లాంటేషన్ పోడు వివాదం జఠిలం కాకుండా చూడాలని పోడుదారుల న్యాయమైన డిమాండ్ను అమలు చేసి అక్రమంగా పోడుదారులు, నాయకులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలని వినతిలో కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొండబోయిన నాగేశ్వరరావు,సహాయకార్యదర్శి యర్రా శ్రీనివాసరావు,నాయకులు కే.నరేంద్ర, భూక్యా శ్రీనివాస్,ఎఫ్ఆర్సీ కమిటీ, ఆదివాసి గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు వజ్జా రామారావు తదితరులు పాల్గొన్నారు.

# ఉరి వేసుకుని పోడు రైతు ఆత్మహత్య



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్ :** పెనుబల్లి మండలం పార్థసారథి పురంలో విషాదం నెలకొంది. ఎట్టి వీరస్వామి (35) అనే పోడు యువ రైతు అప్పుల బాధతో ఉరి వేసుకుని బలవన్మరణానికి పాల్పడ్డాడు. గ్రామస్తులు తెలిపిన సూరాల ప్రకారం పార్థసారథి పురం గ్రామానికి చెందిన ఎట్టి వీరస్వామి మంగళవారం ఉదయం పొలం వద్దకు వెళ్లి వస్తానని భార్యకు చెప్పి ఇంటి నుండి బయలుదేరి వెళ్ళాడు. సాయంత్రం ఇంటికి రాకపోవడంతో బంధువుల ఇళ్లకి, తెలిసిన వారి దగ్గరికి వెళ్లి ఉండవచ్చని వాకబు చేశారు. అయినా ఎక్కడ వీరస్వామి జాడ తెలియలేదు. ఎవరైనా స్నేహితులు ఇళ్లకు వెళ్లి ఉండవచ్చు అని కుటుంబ సభ్యులు వేసి చూశారు. గురువారం సాయంత్రం చౌడారం, భవన్నపాలెం ఫారెస్ట్ బీట్ పరిధిలోని అడవిలోని చెట్టుకి ఉరివేసుకొని మృతి చెంది ఉండడాన్ని అటుగా వెళ్లిన స్థానికులు గమనించారు. మూడు రోజులు గడవడంతో కుళ్ళిన మృతదేహాన్ని కనిపించకుండా పోయిన వీరస్వామిగా గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. మృతుడు పొగాకు పంటను సాగు చేశాడని పొగాకు పంటలో నష్టం రావడంతో మనస్థాపం చెంది ఆత్మహత్యకు పాల్పడి ఉంటాడని కుటుంబ సభ్యులు, స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. మృతిడికి భార్య కుమారుడు, కుమార్తె ఉన్నారు, పొలం వద్దకు వెళ్లి వస్తానని చెప్పి వెళ్లిన భర్త విగత జీవుడై కనిపించడంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. సమాచారం అందుకున్న వియ్యం బంజర ఎస్ ఐ కే. వెంకటేష్ తన సిబ్బందితో ఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతదేహాన్ని పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించారు. ఈ ఘటనపై ఎస్సై కే. వెంకటేష్ కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

# నానో యూరియాతో ప్రయోజనాలు ఎన్నెన్నో...

### రైతులకు వివరించిన ఏవో ప్రసాద్ రాజు





**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్ :** నానో యూరియా వాడకంతో రైతుకి, పంటకు, నేలకు, పర్యావరణానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పెనుబల్లి మండల వ్యవసాయ అధికారి ఏవిఎస్ ప్రసాద్ రాజు వివరించారు. ఐఎఫ్ఎఫ్సిఒ సౌజన్యంతో వ్యవసాయ శాఖ పంటపై నానో యూరియా పిచికారి క్షేత్ర ప్రయోగాన్ని పెనుబల్లి మండలం బయన్న గూడెం, రామచంద్ర రావు బంజర్ గ్రామాల రైతులవద్ద ప్రదర్శించారు. నానో యూరియా భారత దేశ ఉత్పాధన అని దాని ప్రయోజనాలను వివరించారు. 500 ఎంఎల్ నానో యూరియా బాటిల్ ఒక బస్తా యూరియా ప్రత్యామ్నాయంగా వాడొచ్చు. నానో ధర యూరియా బస్తా కంటే తక్కువని నత్రజని, పోషక వినియోగ సామర్థ్యం అధికంగా వేసిన ఎరువు 90 శాతం వినియోగమవుతుంది. అదే సాంప్రదాయ యూరియా పోషక సామర్థ్యం 30 శాతం ఉంటుంది. యూరియా త్వరగా గాలిలో కలిసి పోతుంది. భూమిలోకి పొరల్లోకి చేరుతుంది. ఒక బస్తా యూరియా ఉస్పాదక ఖర్చు 2880 నుండి 3000 రూపాయలు అవుతుంది. అదే 500 ఎంఎల్ నానో యూరియా ఉత్పాదక ఖర్చు రూ.225 మాత్రమే అవుతుంది. ఒక బస్తా యూరియా రూ.266. 50 రైతుకు ఇస్తే మిగతాది సబ్సిడీ రూపంలో ఉత్పాదక సంస్థలకు చెల్లించాలి. అది భారతదేశ ఆర్థిక పరిస్థితిపై భారం పడుతుంది. నానో యూరియా వాడకం వలన సేంద్రీయ పోషకాలైన క్యాల్షియం, ఐరన్, ఆఫర్, మాంగనీస్, జింక్, కోబాల్ట్ అంటే సూక్ష్మక పోషకాలను మొక్కకు అందిస్తుంది. ఒక్క ఆరోగ్యంగా పెరిగి మంచి దిగుబడిని పొందవచ్చు. నానో యూరియా వాడకం ద్వారా పర్యావరణానికి ఎటువంటి హాని కలగదు. ఇన్ని లాభ ప్రయోజనాలు ఉన్న నానో ఏరియా ను వినియోగించి కాలానుగుణంగా వస్తున్న వ్యవసాయ పరిశోధన ఫలితాలను పొందాలని రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పెనుబల్లి క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి కే నరేష్, కంపెనీ ప్రతినిధి మహేశ్వర్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

# యశోద హాస్పిటల్లో నమ్మశక్యం కాని ఫలితం

### విలేకరుల సమావేశంలో సీనియర్ న్యూరో సర్జన్ డాక్టర్ కే.ఎస్ కిరణ్




**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):** యశోద హాస్పిటల్ సికింద్రాబాదునందు విజయవంతంగా నిర్వహించిన ఒక అరుదైన మెడ వెనుక భాగంలో ఏర్పడిన మైక్రో సర్జరీ ద్వారా ట్యూమర్ తొలగించిన విధానం గురించి సీనియర్ న్యూరోసర్జన్ డాక్టర్ కె.యస్. కిరణ్ తెలిపారు. శుక్రవారం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, అరుణ తూడి అనే ఒక 44 సంవత్సరాల వయస్సు గల సూర్యాపేటకు చెందిన మహిళకు నెల రోజులుగా ఆకస్మికంగా మెడ ఎడమ భాగంలో వాపు రెండు పై కాళ్ళ నొప్పి, చేతులలో పట్టు కోల్పోవటం, తలనొప్పి, వాంతులు, ఆకలి కోల్పోవటం వంటి లక్షణాలతో రావటం జరిగిందనీ,వెంటనే ఏం.ఆర్. ఐ సెర్వికల్ చేయగా ట్యూబ్ ఆకారంలో ఉన్న కంతి (1.2 ఐ 3.0) సెంటీ మీటర్ల సైజు కనిపించిందనీఇది చాలా అరుదైన ప్రమాదకరమైన ట్యూమర్ అని ఇది మెదడును ఒత్తిడికి గురి చేస్తుందన్నారు.ఇంకా ఎడమ కరోటిడ్ స్పేస్ లోకి విస్తరించి అంతర్గత మ వెర్టిబ్రల్ ఆర్టరీలపై ఒత్తిడి తెచ్చిందనీ దీన్ని "శ్వానోమా" ( గా నిర్ధారించామనీ తెలిపారు. వైద్య బృందం రెండు దశల శస్త్ర చికిత్సను ఒకేసారి నిర్వహించిందనీ,మొదటి దశలో మెడ ముందు భాగం నుంచి ప్రవేశించి, అంతర్గత కరోటిడ్ ఆర్జరీని ట్యూమర్ నుండి వేరు చేసి,రెండవ దశలో, రోగిని వెనక్కు తిప్పి (ప్రమ్ పొజిషన్లో) మెడ వెనుక భాగం ద్వారా శస్త్ర చికిత్స చేసి, సి 1ఆర్చ్ను తొలగించి వెర్టిబ్రల్ ఆర్టరీకు అంటుకున్న ట్యూమర్ను జాగ్రత్తగా వేరుచేసి పూర్తిగా తొలగించామన్నారు. నాడి నుంచి ఈ క్లిష్టమైన ట్యూమర్ను తొలగించడానికి అత్యాధునిక కలర్ డాప్లర్ ఇంట్రా ఆపరేటివ్, యం.ఆర్.ఐ.ని ఉపయోగించినట్లు తెలిపారు. శస్త్ర చికిత్స సమయంలో న్యూరోమానిటరింగ్ ను ఉపయోగించి నరానికి సంబంధిత పర్యవేక్షణను నిర్వహించామనీ,శస్త్ర చికిత్స అనంతరం రోగికి ఎడమచేతిలో నొప్పి తగ్గి పట్టుదల మెరుగుపడిందన్నారు. కొత్తగా ఎలాంటి నర సంబంధిత లోపాలు కనిపించలేదనీ పేషంటు 5 నెలల తరువాత పూర్తిగా కోలుకొని సాధారణ జీవితం గడుపుతోందన్నారు.ఈ విజయవంతమైన శస్త్ర చికిత్సకు బాధ్యత వహించిన వైద్య బృందాన్ని యశోదా హాస్పిటల్స్ యాజమాన్యం అభినందించింది.

SWARNA BHARATHI
SBIT
INSTITUTE OF SCIENCE & TECHNOLOGY
An Autonomous Institution
(A Private Un-Aided Non-Minority Institution)
Accredited by NAAC with A+, Approved by AICTE & Affiliated to JNTUH

ADMISSION NOTIFICATION
FOR I YEAR B. TECH. CATEOGRY 'B' FOR THE ACADEMIC YEAR 2025-26

Applications are invited from eligible candidates for admission into I Year B.Tech. Courses under Category 'B' Seats for the academic year 2025-26 as per the details given below.

| B.Tech. | CSE | CSE (AI & ML) | CSE (DS) | ECE | EEE |
|---|---|---|---|---|---|
| Total Intake | 180 | 120 | 60 | 120 | 60 |
| No. of Seats | 54 | 36 | 18 | 36 | 18 |

Application form and instructions to the candidates can be downloaded from the college website www.sbit.ac.in or obtained from the office. The Application fee for registration is Rs. 2,000/- (Non-refundable) should be paid offline only; Tuition Fee Rs. 66,700/-. Admissions will be made strictly as per the guidelines of TGCHE, Hyderabad. The last date for submission of application form along with copies of relevant certificates at college office is 30-07-2025 by 5 PM.

Date: 19-07-2025
Dr. G. Raja Kumar, M.Tech., Ph.D., Principal
Sri G. Krishna, M.Sc., M.Ed. Chairman

Mobile: 98499 87609, Ph.No. 8712112331, 8712712331, www.sbit.ac.in; principal@sbit.ac.in

## వెలుగుమట్ల అర్బన్ పార్క్ అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేసిన రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు








**ఖమ్మం, జూలై -18 :** నగరంలోని వెలుగుమట్ల అర్బన్ ఫారెస్ట్ పార్కులో శుక్రవారం పలు అభివృద్ధి పనులకు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్ లతో కలిసి ప్రారంభోత్సవం, శంఖుస్థాపన లు చేశారు. ఇందులో వాకింగ్ ట్రాకులు, సైక్లింగ్ ట్రాక్, పిల్లల ఆట స్థలాలు, థీమాటిక్ గార్డెన్లు, విశ్రాంతి మండపాలు, చైన్ లింక్ ఫెన్సింగ్, కార్తీక వన భోజనం డైనింగ్ హాల్, పార్క్ సందర్శకుల కోసం ప్రత్యేకంగా నిర్మించిన భోజన హాల్, కమ్యూనిటీ కిచెన్ సమూహ సమావేశాలు, సామాజిక కార్యక్రమాల కోసం నూతనంగా నిర్మించిన వంటగది, అటవీ మంటలు, ఇతర అవసరాల కోసం వినియోగించేందుకు ట్రాక్టర్ విత్ వాటర్ టాంకర్, బ్యాటరీ ద్వారా నడిచే చెత్త తొలగింపు వాహనం, పార్క్ పరిసరాల్లో పరిశుభ్రత కోసం మున్సిపాలిటీ అందించిన ప్రత్యేక వాహనంలు ఉన్నాయి. ఈ అభివృద్ధి పనులు హరిత నిధి, మున్సిపల్ నిధులతో చేపట్టబడుతున్నాయి. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణతో పాటు ప్రజల ఆరోగ్య పరిరక్షణకు, జీవన ప్రమాణాల మెరుగుదలకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందన్నారు. ఖమ్మం నగరం నగర హరితవనం అభివృద్ధి, పరిశుభ్రతలో ఆదర్శ నగరంగా ఎదుగుతోందన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, నగరాల్లో హరిత వృద్ధి వాతావరణ నాణ్యతను మెరుగుపరచడమే కాకుండా, ప్రజారోగ్యానికి కూడా ఎంతో మేలు చేస్తుందన్నారు. ప్రతి మొక్క కూడా భవిష్యత్ తరాలకు ఆశగా నిలుస్తుందన్నారు. 'ఒక మొక్క అమ్మ పేరు మీద' కార్యక్రమం ద్వారా ప్రతి ఒక్కరు తమ తల్లి జ్ఞాపకార్థంగా ఒక మొక్కను నాటాలని, దాన్ని సంరక్షించాలని అన్నారు. వన మహోత్సవం క్రింద నాటిన మొక్కలను రక్షించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రజల చురుకైన భాగస్వామ్యం ఈ మహత్తర కార్యక్రమాన్ని విజయవంతం చేస్తోందని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా వన మహోత్సవంలో భాగంగా "ఒక మొక్క అమ్మ పేరు మీద" అనే అంశంపై భారీ స్థాయిలో వృక్షార్చన కార్యక్రమం నిర్వహించబడింది. మంత్రి, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, నగర మేయర్ పునుకొల్లు నీరజ, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, డీఎఫ్ఓ సిద్దార్థ్ విక్రమ్ సింగ్, జిల్లా అధికారులు, ఎఫ్‌డిఓ మంజుల, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, మునిసిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్లు, అటవీ శాఖ అధికారులు, సిబ్బంది, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆర్యోగ కేంద్రాల్లో ప్రసవాలు జరగాలి .. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి






### అవసరమైన మందులు ఆరోగ్య కేంద్రాల్లో అందుబాటులో ఉండాలి

### వైద్యాధికారులు, సిబ్బంది సమయపాలన పాటించాలి

### కామేపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పశు వైద్య కేంద్రాల ఆకస్మిక తనిఖీలు చేసిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం, జూలై -18:** ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సాధారణ ప్రసవాలు, లో రిస్క్ కేసుల ప్రసవాలు జరిగేలా వైద్యాధికారులు దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కలెక్టర్, కామేపల్లి మండల కేంద్రంలో శుక్రవారం పర్యటించి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పశు వైద్య కేంద్రాల ఆకస్మిక తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ఫార్మసీ, పరీక్ష గది, ఆసుపత్రిలో మందుల నిల్వలు, సాధారణ ప్రాథమిక వైద్య సేవలు, గర్భిణీ మహిళలకు అందుతున్న సేవలు, ఆసుపత్రి నిర్వహణ, ప్రజలకు అందించనున్న చికిత్సలు, క్యాజువాలిటీ, ఓపీ సేవలు, ల్యాబ్ లో నిర్వహిస్తున్న వైద్య పరీక్షలు, ఇన్ పేషంట్ వార్డ్ లను కలెక్టర్ పరిశీలించారు. ఇన్ పేషంట్ వార్డులో జ్వరంతో చికిత్స పొందుతున్న సోహాయిల్ తో కలెక్టర్ ఆరోగ్య పరిస్థితి, కేంద్రంలో అందుతున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ల్యాబ్ లో ఏ ఏ రకాల పరీక్షలు, రోజుకు ఎన్ని చేపడుతున్నవి, కేంద్రంలో చేస్తున్నవి, సాంపిల్స్ జిల్లా కేంద్రానికి పంపుతున్న వివరాలు తనిఖీ చేశారు. కిట్లు అందుబాటులో ఉన్న అత్యవసర పరీక్షలు కేంద్రంలోనే చేపట్టాలన్నారు. హెల్త్ సూపర్వైజర్ ఏం ఏం బాధ్యతలు చేపడుతున్నది అడిగి తెలుసుకున్నారు. ఫార్మాసిట్ లు ఎంత మంది, సిబ్బంది ఎంత మంది ఉంది అడిగి తెలుసుకున్నారు. ఇడిడి క్యాలండర్ గురించి అడిగి అప్ డేట్ చేయక పోవడంతో వెంటనే చేయాలన్నారు. స్టాఫ్ టూర్ ప్రోగ్రామ్స్ ఖచ్చితంగా నమోదు చేయాలని, ఆరోగ్య కేంద్రానికి వచ్చిన పిదపనే టూర్ ప్రోగ్రామ్స్ లో నమోదుచేసి వెళ్లాలని అన్నారు. ఏఎన్సి రిజిస్టర్ తనిఖీ చేసి, ఎంసిహెచ్ పోర్టల్ లో అప్ డేట్ చేయాలన్నారు. గర్భిణులకు అందించు వైద్య సేవలు అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య కేంద్రంలో లేబర్ రూమ్, సిబ్బంది అందుబాటులో ఉన్నందున సాధారణ ప్రసవాలు, లో రిస్క్ కేసులు చేపట్టాలని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 13 సబ్ సెంటర్లు, 64 మంది ఆశాలు ఉన్నారని, ఇడిడి ప్రకారం గర్భిణులను ఫాలో అప్ చేయాలన్నారు. ప్రసవాలు కనీసం 30 జరగాలన్నారు. శుక్రవారం డ్రై డే ను పాటించాలన్నారు. ఎన్ని ఓపి ఎంత మంది వస్తున్నది, డెంగ్యూ, చికెన్ గున్యా, మలేరియా కేసులు ఎన్ని నమోదు అయినవి అడిగి తెలుసుకున్నారు. అవసరమైన మందుల జాబితా తయారుచేసి, మందులు స్టాక్ లో ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. రికార్డుల నిర్వహణ పకడ్బందీగా ఉండాలని అన్నారు. అనంతరం పశు వైద్యశాల వద్దకు వెళ్లి, చికిత్స కు వచ్చిన మేకలను కలెక్టర్ పరిశీలించారు. సోమాటైటిస్ తో మేకలు బాధపడుతున్నట్లు పశు వైద్య అధికారి తెలిపి, మందులు సరఫరా కావాలన్నారు. భవనం శిథిలావస్థకు చేరినందున పీఆర్ ఇంజనీరింగ్ శాఖతో ఎస్టిమేట్ వేసి, ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. అక్కడ ఉన్న వారితో కలెక్టర్ మాట్లాడారు. ఎన్ని గేదెలు ఉన్నవి, ఎంత పాల ఉత్పత్తి జరుగుతుంది, పాలు ఎక్కడ అమ్ముతున్నది అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక సరఫరా చేస్తామని, బిల్లులు ప్రతి సోమవారం ఖాతాలో జమచేస్తామని అన్నారు. జిల్లా కలెక్టర్ తనిఖీల సందర్భంగా వైద్యాధికారిని డా. శిరీష, పశు వైద్య అధికారి డా. జి. నాగులు, వైద్య సిబ్బంది, తదితరులు ఉన్నారు.



### ఇంట్లో సరిచేసుకోలేని సన్నాసులు

# దేశ రాజకీయాలు చేస్తారట

### కేటీఆర్ పై మంత్రి తుమ్మల సంచలన వ్యాఖ్యలు

**ఖమ్మం సూర్య బ్యూరో:** ఇంట్లో సరిచేసుకోలేని సన్నాసులు దేశ రాజకీయాలు చేస్తారట అని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు ఎద్దేవ చేశారు. ఖమ్మం పర్యటన సందర్భంగా బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే, కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం పై సీఎం, మంత్రులు తీరుపై పలు ఆరోపణలు చేశారు. ఈ మేరకు శుక్రవారం ఖమ్మం లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మంత్రి తుమ్మల నాగేశ్వరావు వాటిని తిప్పి కొట్టారు. కేటీఆర్ తప్పు పట్టారు. ఆయన ఏమన్నారంటే. మాట్లాడేముందు మీ నాన్న గారినీ అడిగి అభివృద్ధి పై మాట్లాడాలి. ప్రజలు పీకేసినోళ్లు పీకుతామంటే అపహాస్యం గా ఉంది.మీ అహంకారం వల్లే ప్రజలు గుణపాఠం చెప్పారు. సీతారామ ప్రాజెక్ట్ రోళ్లపాడు లో కేసీఆర్ శంకుస్థాపన చేస్తే ఎందుకు రీ డిజైన్ లో మార్చారు. ఇంట్లో సరిచేసుకోలేని సన్నాసులు దేశ రాజకీయాలు చేస్తారట. అసెంబ్లీ లో బుద్ధి చెప్పినా పార్లమెంట్ లో బుద్ధి చెప్పినా సిగ్గు రాలేదు. బనకచర్ల మీద కాళేశ్వరం పైన బొక్కినా ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరు..పెద్దాయన ను ఇబ్బంది పెట్టేలా కేటీఆర్ రాజకీయం.పిచ్చి మాటలు రోత మాటలు మాట్లాడి రాజకీయాలు దిగ జార్చొద్దు. విందుల్లో విలాసాల్లో మునిగి గోదావరి కృష్ణా నదుల వాటాలు దారాదత్తం చేసారు.ఏ మొహం పెట్టుకుని నిస్సిగ్గుగా మాట్లాడుతున్నారు. మీ పాలనలో జరిగిన విధ్వంసం సరి చేసేందుకు ఇంత కాలం పట్టింది. రైతు శవాల పై పేలాలు ఏరుకుని అధికారం లోకి రావాలని మీ కలలు కలగానే మిగులుతాయి. ముఖ్యమంత్రి పై మాట్లాడే ముందు ఇంగిత జ్ఞానం తో మాట్లాడాలి. మీ పాలనలో పడావు పడ్డ సీతారామ ప్రాజెక్ట్ ను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తున్నాం. రాజీవ్ లింక్ కెనాల్ తో సాగర్ ఆయకట్టు కు గోదావరి నీళ్ళు అందిస్తున్నాం. మీడియా సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ దుర్గాప్రసాద్, మేయర్ నీరజ, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహార్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరావు కార్పొరేటర్ కమర్తపు మురళి తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో సిపిఐకి తిరుగులేదు

### గ్రామ గ్రామాన సిపిఐ జెండా ఎగరాలి

### సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ పాషా



**లక్ష్మీదేవిపల్లి,సూర్య(మేజర్ న్యూస్) -** లక్ష్మీదేవిపల్లి మండలం లోని హమాలీ కాలనీ లో సిపిఐ మండల 4వ మహాసభ శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చంద్రగిరి శ్రీనివాసరావు అధ్యక్షతన వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మహాసభలో సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా పాల్గొని మాట్లాడుతూ కొత్తగూడెం నియోజకవర్గంలో సిపిఐ పార్టీ పురుడు పోసుకున్న గడ్డ లక్ష్మీదేవిపల్లి మండలం అన్నారు. మండలంలో పలు ప్రాంతాల అభివృద్ధికి సిపిఐ పార్టీ నాటి నుండి నేటి వరకు అనేక రకాల పోరాటాలను నిర్వహించి ప్రజల శ్రేయస్సే పరమావధిగా భావించి సమస్యల పరిష్కారం దిశగా పని చేసిందని తెలిపారు. మండలంలో పోడు భూములు, అంబసత్రం భూముల సమస్యల పరిష్కారానికి సైతం భారత కమ్యూనిస్టు పార్టీ ముందుండి ప్రజల పక్షాన నిలబడిందని గుర్తు చేశారు. మండలంలో పలు ప్రాంతాలను సిపిఐ పార్టీ నిర్మించి ఈ ప్రాంత ప్రజల అభివృద్ధికి బాటలు వేసిందని తెలిపారు. మండలంలో ఎటువంటి ఎన్నికలనైనా జయించగలిగే పటిష్టమైన నాయకత్వాన్ని కలిగి ఉందన్నారు. ఈ ప్రాంతం పూర్తి ఏజెన్సీ ప్రాంతమై ఉన్న ఇక్కడి ప్రజల అభివృద్ధికి ఎటువంటి ఆటంకం లేకుండా ప్రజాసేవే ముఖ్యమని భావించే నాయకత్వాన్ని కలిగి ఉన్నామన్నారు.ఈ సందర్భంగా హమాలి సంఘం నాయకులు జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా, మండల కార్యదర్శి చంద్రగిరి శ్రీనివాసరావును శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కల్లూరు వెంకటేశ్వర్లు, జిల్లా కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, చంద్ర నరేంద్ర, సలిగంటి శ్రీనివాస్, వెంకట నరసయ్య, లక్ష్మారెడ్డి, సత్యనారాయణ, శ్రీనివాస్, గోవిందు,లింగయ్య, రవి, ఉపేందర్, కృష్ణ, రాజు, పూర్ణచందర్ రావు, రాంప్రసాద్, మాధవ్ రావు, కరిష రత్నకుమారి, మామిడాల ధనలక్ష్మి, మంద నిర్మల, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## అంకమ్మ తల్లి బోనాలకు సర్వం సిద్ధం...

### ఆలయాల అభివృద్ధి ప్రదాత మారగాని శ్రీనివాసరావు..



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-** మండల కేంద్రంలో గ్రామ దేవతగా పేరుగాంచిన శ్రీ శ్రీ అంకమ్మ తల్లి, గోపయ్య తిరుపతమ్మ తల్లి, మహాలక్ష్మి అమ్మవార్ల దేవాలయంలో ఆదివారం జరిగే బోనాల పండుగ ఏర్పాట్లు సర్వం సిద్ధం చేసినట్లు శ్రీ భ్రమరాంబ సమేత మల్లిఖార్జున స్వామి ఆలయ పునర్నిర్మాణ వ్యవస్థాపకులు, ఆలయాల అభివృద్ధి ప్రదాత, హరిహర ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మారగాని శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ ప్రాంగణంలో గత నాలుగు సంవత్సరాల నుండి ఆషాడ మాస బోనాల పండుగ నిర్వహిస్తున్నామని, ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం బోనాల పండగలో గ్రామంలోని ఆడబిడ్డలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి నైవేద్యం సమర్పించి అమ్మవారి కృపకు పాత్రులు కావాలని పిలుపునిచ్చారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సమస్యలు పరిష్కరించాలి

### నీటి సమస్యని పరిష్కరించాలి

### అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు వేసి నిధులను కేటాయించాలి




**కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్)-** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పి డి ఎస్ యు ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉన్నటువంటి సమస్యలు పరిష్కరించాలని జిల్లా ప్రధాన కార్యదర్శి జె.గణేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కు మధ్యాహ్న భోజనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. కళాశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు పేద విద్యార్థులకు ప్రభుత్వం కళాశాలలపై దృష్టి సారించాలని ' కళాశాలలో సరైన టాయిలెట్స్ మరుగుదొడ్లు ప్రయోగశాలలు లేకపోవడం వాళ్ళ విద్యార్థులు ప్రయోగాలకు దూరమవుతున్న పరిస్థితి కోల్పోతున్నారన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుకునే విద్యార్థులు వెనుకంజలో ఉంటున్నారని, విద్యా సంవత్సరం ప్రారంభమై నెల గడుస్తున్నప్పటికీ అధికారుల నిర్లక్ష్యం వల్ల విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారని కళాశాలలో క్లాస్ రూమ్ లో ఫాన్స్, మరుగుదొడ్లు, ప్రహరీగోడలు సరిగ్గా లేక విద్యార్థుల అవస్థలు పడుతున్నారు. వర్షాకాల నేపథ్యంలో కళాశాల భవనములు శిథిలావస్థలకు వచ్చాయని, సమస్యల వలయంగా మారుతున్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదవక పోవడం అడ్మిషన్లు కరువు అవడం, వీటికి ప్రధాన కారణమన్నారు. ఇప్పటికైనా జిల్లా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉన్నత అధికారి డి ఏ ఈ ఓ : హెచ్.వెంకటేశ్వర్లు' స్పందించి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మెరుగైన విద్యను విద్యార్థులకు అందేలా చూడాలన్నారు. ప్రభుత్వ కళాశాలల సమస్యలు పరిష్కరించాలని లేని యెడల పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్మిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నాయకులు వి. భార్గవ్, ఎం. రాహుల్, డి ప్రణయ్, మహేష్, జి.గీతాంజలి, శైలు, తదితరులు పాల్గొన్నారు.

## రేగా కాంతారావుని పరామర్శించిన కేటీఆర్




**కరకగూడెం, సూర్య (మేజర్ న్యూస్) -** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు మాతృమూర్తి రేగా నర్సమ్మ ఇటీవలే మృతి చెందారు.శుక్రవారం రేగా కాంతారావు స్వగ్రామం కరకగూడెం మండలం సమత్ భట్టుపల్లి లో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ,మాజీ మంత్రుల పువ్వాడ అజయ్ కుమార్ ,సత్యవతి రాథోడ్ నర్సమ్మ చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. నివాళులర్పించిన వారిలో వనమా వెంకటేశ్వర్రావు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, రాకేష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే లు మెచ్చా నాగేశ్వరరావు, హరి ప్రియ,శంకర్ నాయక్, తదితరులు ఉన్నారు.

## పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలి



**గుండాల, సూర్య (మేజర్ న్యూస్)-** పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని, రాష్ట్రంలో ఉన్న విద్యారంగ సమస్యలపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష జరిపి సమస్యలు పరిష్కరించాలని, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని ఏఐఎస్ఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు ఎస్కే షాహిద్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఏఐఎస్ఎఫ్ గుండాల మండల సమితి ఆధ్వర్యంలో పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ మరియు ఫీజు రీయింబర్స్మెంట్, నిధులు విడుదల చేయాలనీ గుండాల తాసిల్దార్ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించి వివిధ సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని తహసిల్దార్ కు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాటి ముఖ్యమంత్రి వైఎస్. రాజశేఖర్ రెడ్డి పేద విద్యార్థుల ఉన్నత విద్య కోసం ఫీజురీయింబర్స్మెంట్ పథకాన్ని తీసుకొచ్చారని, ఎంతో మంది విద్యార్థులు ఈ పథకం ద్వారా లబ్ది పొందాలని అన్నారు. కానీ నేడు అధికారంలో ఉన్న అదే కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకాన్ని నిర్వీర్యం చేసే విధంగా వ్యవహరిస్తోందని, అధికారం చేపట్టి 18 నెలలు కావస్తున్నా ఇంత వరకు విద్యారంగంలో ఉన్న సమస్యలు పట్టించుకోకపోవడం లేదని సమస్యలతో విద్యార్థులు సతమతమవుతున్న విద్యాశాఖ, రేవంత్ రెడ్డి దగ్గరే పెట్టుకుని కనీసం విద్యార్థుల సమస్యల పై దృష్టిపెట్టకుండా, 16 లక్షల మంది విద్యార్థుల జీవితాలతో చెలగటం ఆడుతున్నారని, ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఈ మొండి వైఖరిని మార్చుకొని స్కాలర్షిప్స్, ఫీజురీయింబర్స్మెంట్ నిధులు వెంటనే విడుదల చేసి విద్యార్థులకు న్యాయం చేయాలన్నారు. అదేవిధంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం లేక దూర ప్రాంతల నుంచి వచ్చే విద్యార్థులకు ఇబ్బంది అవుతుందని వెంటనే ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల పోరాటాలను ఉద్రిక్తం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు కొప్పుల పవన్ కళ్యాణ్,ఎస్కే నాసిర్,ఎస్కే షబ్బీర్, పల్లెర్ల రవి వర్మ, యశ్వంత్, విద్యార్థులు పాల్గొన్నారు.

## మాడవీధుల విస్తరణ పనులు వేగవంతం చేయాలి





### మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**భద్రాచలం,సూర్య (మేజర్ న్యూస్) -** భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ పరిసరాల్లో జరుగుతున్న మాడవీధుల విస్తరణ పనులను త్వరితగతిన పూర్తిచేయాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచారం, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం భద్రాచల పర్యటనలో భాగంగా మంత్రి, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తో కలిసి విస్తరణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాడవీధుల అభివృద్ధి ప్రణాళిక, ఇప్పటివరకు చేపట్టిన పనుల పురోగతి తదితర అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ భద్రాచల రామాలయం రాష్ట్రానికి ఆధ్యాత్మికంగా అత్యంత ప్రాధాన్యమున్న స్థలం. ఇక్కడికి వేలాదిగా భక్తులు వస్తారు. వారి కోసం చేపడుతున్న మాడవీధుల విస్తరణను ఏ మాత్రం ఆలస్యం చేయకూడదు. పనులు వేగవంతంగా పూర్తి చెయ్యాలి అని అన్నారు.మాడవీధుల విస్తరణలో భాగంగా పరిహారం ఇచ్చిన ఇండ్లను తక్షణమే తొలగించాలని, ప్రజలతో సంప్రదించి శాంతియుతంగా చర్యలు తీసుకోవాలని మంత్రి అధికారులను ఆదేశించారు. దీనితో పాటు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో సమగ్ర మాస్టర్ ప్లాన్ రూపొందించాలన్నారు. ఈ ప్రణాళిక భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని నిర్మాణాలకు మార్గదర్శకంగా ఉండేలా రూపొందించాలన్నారు. మంత్రి పర్యటనలో జిల్లా అధికారులు, పంచాయతీ సిబ్బంది, ఆలయ ప్రతినిధులు, వివిధ శాఖల ఇంజినీర్లు పాల్గొన్నారు.

## ఉద్యోగ ఉపాధ్యాయులహక్కుల సాధన కొరకు పోరాటాలే శరణ్యం

### టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జోగ.రాంబాబు



**ఆళ్లపల్లి,సూర్య (మేజర్ న్యూస్) -** ఉద్యోగ ఉపాధ్యాయులహక్కుల సాధన కొరకు పోరాటాలే శరణ్యమని టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జోగ.రాంబాబు పేర్కొన్నారు. శుక్రవారం ఆళ్లపల్లి మండల కేంద్రంలో జరిగిన టిపిటిఎఫ్ మండల శాఖ సమావేశంలో సమావేశమునకు మండల కమిటీ అధ్యక్షులు బానోత్ భోజ్య అధ్యక్షత వహించగా,టి పి టి ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జోగరాంబాబు హాజరై మాట్లాడారు. ఉద్యోగ ఉపాధ్యాయుల హక్కుల సాధన కోసం శాంతియుతమైన,వ్యూహాత్మకమైన పోరాటాలే ప్రస్తుతం ఏకైక మార్గమని అన్నారు. ప్రభుత్వానికి పునరాలోచన కలిగించేలా ఉద్యమాలను ఉధృతం చేయవలసిన అవసరం ఉందని ఆయన పిలుపునిచ్చారు. ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ( %ఖుఖాజ%) ఆధ్వర్యంలో ఈ క్రింది దశల వారి ఆందోళన కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించినైనది. ఈనెల 23,24 తేదీలలో మండల తహసీల్దారు ద్వారా ముఖ్యమంత్రి కి వినతి పత్రాలు సమర్పణ, ఆగస్టు 1 జిల్లా కేంద్రంలో ఉపాధ్యాయ ధర్నా, ఆగస్టు 23న ధర్నా చౌక్ హైదరాబాదు నందు మహా ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. పి ఆర్ సి,డిఏ లు, పెండింగ్ బిల్లులువంటి పలు కీలక అంశాల సాధన కోసం ఉపాధ్యాయ సంఘాలు చిత్తశుద్ధితో కలిసికట్టుగా ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి ఈసం ముత్తయ్య, బి.రవి, రమేష్, కుమార్ రాజా, సంపత్, బావ్ సింగ్, రామయ్య, తులసిరామ్, చిన్న, శ్రీను, రాము, రవి పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డి పై కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు దొర అహంకారానికి నిదర్శనం

### జిల్లా మంత్రులపై చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి

### కాంగ్రెస్ నాయకుడు రాజేష్



**ములకలపల్లి,సూర్య(మేజర్ న్యూస్)-** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు పరామర్శల పేరుతో పర్యటించిన టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్యమంత్రి పై మాట్లాడే ముందు కేటీఆర్ ఇంగిత జ్ఞానంతో మాట్లాడాలని కాంగ్రెస్ నాయకుడు సురభి రాజేష్ అన్నారు.గత పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో ఉమ్మడి ఖమ్మం జిల్లాకి ఏమి చేసారో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ఏమి చేసిందో తెలుసా అని ప్రశ్నించారు. టిఆర్ఎస్ నాయకుల్ని గ్రామాల్లోకి పంపించండన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత అన్ని వర్గాల ప్రజలు ఆనందంగా ఉన్నారని ఆయన తెలిపారు.జిల్లా లో ఉన్న ముగ్గురు మంత్రులపై కేటీఆర్ మాట్లాడిన మాటలు వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. మరోసారి కేటీఆర్ భాష మార్చుకోక పోతే ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలు గతంలో మూడు సార్లు బుద్ధి చెప్పారని నాలుగోసారి కూడా బుద్ధి చెబుతారని ఆయన అన్నారు.

# మా గ్రామంలో రహదారి ఏర్పాటు చేయండి





## సంది బంధం గ్రామస్తులు ఆవేదన

### సిపిఐ ఎంఎల్ ప్రజాపంద మాస్ లైన్ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో వీధి రోడ్డు మరమ్మత్తు

**ఆళ్లపల్లి, సూర్య(మేజర్ న్యూస్) –** మండలపరిధిలోని నడిమి గూడెం గ్రామపంచాయతీలో గల గ్రామం సంధి బంధం గ్రామంలో అభివృద్ధి జరగడం లేదంటూ అక్కడి ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అనేక సంవత్సరాలుగా వీధిరోడ్ల సమస్యలు ఉన్నాయని, తమ గ్రామంలో సిసి రోడ్ వెయ్యాలని స్థానిక ప్రజాప్రతినిధులకు, అధికారులకు, అలాగే పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు దృష్టికి తీసుకువెళ్ళమని తెలుపుతున్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా పాయం వెంకటేశ్వర్లు తమ ఊరికి వచ్చిన సందర్భంలో కూడా సమస్యలు విన్నవించామని, అయినా ఫలితం లేకపోగా ప్రజలు రోడ్డుపై నడవాలంటే ఇబ్బంది పడుతున్నారన్నారు. సిపిఐ ఎంఎల్ ప్రజాపంద పార్టీ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో సంది బంధం గ్రామంలోని గ్రామస్తుల తోటి మాట్లాడి ప్రజా ప్రతినిధులు ఎమ్మెల్యే పట్టించుకోవడం లేదని వారికీ వారే తలో పైసా వేసుకుని రోడ్డును మరమ్మతు చేసుకోవాలని పిలుపునిచ్చారు. దింతో గ్రామస్తుల సహకారంతో జెసిపి ట్రాక్టర్లతో మట్టిని తోలి సుమారు 400 మీటర్ల రోడ్డును బాగు చేసుకున్నారు. ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధులు సంది బంధం గ్రామంలో సిసి రోడ్లను ఏర్పాటు చేయాలని పత్రికముఖంగా కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సంధి బంధం గ్రామ కమిటీ నాయకులు, పెద్దమనుషులు బొమ్మల గౌరయ్య, జోగసారన్నా, ఈసం సమ్మయ్య, బొమ్మల వసంతరావు,గొగ్గల భరతు, బొమ్మల శ్రీను, పాల్గొన్నారు.

# సివిల్ కార్పొరేట్ హెచ్ఓడి కి శుభాకాంక్షలు తెలియజేసిన సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం సిఐటియు నేతలు



**కొత్తగూడెం సింగరేణి, సూర్య(మేజర్ న్యూస్)–** సింగరేణి కొత్తగూడెం కార్పొరేటు సివిల్ విభాగానికి నూతనంగా హెచ్ఓడి (ఎస్ఈ)గా బాధ్యతలు చేపట్టిన పి రాజేంద్రప్రసాద్ కి శుక్రవారం సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘం సిఐటియు ఆధ్వర్యంలో పుష్ప గుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు భూక్య రమేష్ మాట్లాడుతూ కాంట్రాక్టు కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని కోరారు. సింగరేణి సంస్థ అభివృద్ధి కోసం , కంపెనీ లాభాల్లో నడిచేందుకు సింగరేణి కాంట్రాక్టు కార్మికులు శక్తినంతా ధారపోసి కష్టం చేసి పనిచేస్తుంటే వారికి ప్రతి నెల 7వ తేదీలో పే జీతాలు ఇవ్వాల్సిన కాంట్రాక్టర్లు చెల్లించడం లేదన్నారు. కార్మికులు ఎదుర్కొంటున్న మిగిలిన సమస్యలు వీలైనంత త్వరగా పరిష్కరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కాళీ ఎంప్లాయిస్ యూనియన్ కోశాధికారి వై వెంకటేశ్వరరావు సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం బ్రాంచ్ ఉపాధ్యక్షులు గూగుల్ సక్రం , సహాయ కార్యదర్శి మాతంగి రాజేష్, నాయకులు గిరి, ప్రసాద్, పాల్గొన్నారు.

# గుండె, లివర్ సంబంధిత వ్యాధితో ఉద్యమ నాయకురాలు మంజుల






## టీఎన్జీవో అధ్యక్షులు వెంకట పుల్లయ్య సాయం

### ఉద్యమ కుటుంబాన్ని ఆదుకోవాలని విజ్ఞప్తి


**కొత్తగూడెం, అర్బన్, సూర్య(మేజర్ న్యూస్)–** కొత్తగూడెం జిల్లా కేంద్రం లోని రైటర్ బస్తి ఏరియాలో పేద కుటుంబానికి చెందిన దళిత, నేతకానీ మహిళా జాడి మంజుల గత కొంత కాలంగా గుండె, లివర్ సంబంధిత వ్యాధితో బాధపడుతున్నారు. మంజుల చిన్న తనం నుండే చాలా చురుకుగా, చదువుల్లో ముందుఉంటూ పోస్ట్ గ్రాడ్యుయేట్ చేశారు. తర్వాత తల్లిదండ్రులను కోల్పోయి, అయినవారు అందరూ ఉన్నా, విద్యార్థి సంఘం పిడిఎస్యు పనిచేసి, పి ఓ డబ్ల్యు మహిళా సంఘం లో పనిచేస్తున్నారు. తెలంగాణ ఉద్యమంలో అన్ని కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ తనదైన ముద్ర వేసుకున్నారు. విద్యా సంస్థలో ఏ సమస్యలున్నా, విద్యార్థుల తరఫున గాని తల్లిదండ్రులు తరఫున గాని ఎట్లాంటి ఇబ్బందులు కాకుండా చూసుకున్నటువంటి వ్యక్తిత్వం ఆమెది. విద్యాసంస్థల యాజమాన్యాలు కూడా మంజుల చాలా సుపరిచితురాలు. అనంతరం తెలంగాణ ఉద్యమ సమయంలోనే తెలంగాణ ధూమ్ ధామ్, జానపద కళాకారుడు, విద్యార్థి, ఉద్యమ కారులు కొండ జంపన్న ను పెళ్లి చేసుకున్నారు. తర్వాత ప్రస్తుతం కొత్తగూడెంలో భర్త కొండ జంపన్న తో కలిసి ఉంటున్నారు. జంపన్న జర్నలిస్ట్ గా కొత్తగూడెం లో పని చేస్తున్నారు. బాబు పుట్టిన తర్వాత ఈ సమస్య ఉత్పన్నమైంది. భర్త జంపన్న,తోబుట్టువులు,కలిసి చేతనైన కాడికి వైద్యం చేయిస్తున్నారు. వైద్య ఖర్చులు, మందులు భారం అవుతుండడంతో స్తోమత లేక ఎదురు చూస్తుండగా నెల క్రితం టీఎన్జీవో అధ్యక్షులు, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సంగం వెంకట పుల్లయ్య కు విషయం చెప్పగా వెంటనే స్పందించి హైదరాబాద్ లో ఉన్న మహావీర్ హాస్పిటల్ కు స్వయంగా దగ్గర ఉండి పంపించారు. మీడియా యూనియన్ నాయకులు, మనం పత్రిక బృందం, స్నేహితులు చరవాణి ద్వారా ఆశ్రయించి సాయం కోరగా స్పందించిన వారు పూర్తి వివరాలు తెలుసుకుని ధైర్యం చెప్పి వారి సభ్యులందరి తరపున వైద్య ఖర్చులు, మందుల నిమిత్తం ఆర్థిక సాయాన్ని ఫోన్ పే ద్వారా ప్రత్యక్షంగా అందించారు. సాయం పొందిన మంజుల వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ప్రస్తుతం మంజుల హైదరాబాద్ లోని మహావీర్ ఆసుపత్రిలో చికిత్స పొందు తున్నారు. చికిత్స కోసం, పరీక్షలు, మందుల కోసం వారికి ఆర్థికంగా తోడ్పాటు అందించిన వారు మాట్లాడుతూ తోటి ఉద్యమ మిత్రులు, శ్రేయోభిలాషులు, సామాజిక, రాజకీయ,ప్రజా సంఘాల నాయకులు మానవత్వంతో స్పందించి మహిళ ఉద్యమకారురాలు మంజులని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తమకు తోచినంత సాయం చేయాలని ఈ సందర్భంగా వారు విజ్ఞప్తి చేశారు. సాయం చేయదలచిన వారు ఫోన్ పే, గూగుల్ పే నెంబర్ కొండా జంపన్న–మంజుల 9640542368, 9704732305 కి పంపించాలని విజ్ఞప్తి చేశారు.

# కారుణ్య నియామకాల కొరకు ఏరియా లెవెల్ డిపెండెంట్ కమిటీ సభ్యులతో కౌన్సిలింగ్



**కొత్తగూడెం సింగరేణి, సూర్య(మేజర్ న్యూస్)–** కొత్తగూడెం ఏరియా జి.యం. ఎం. షాలేం రాజు ఆదేశాల మేరకు కారుణ్య నియామకాల కొరకు జికెఓసీ, ఆర్.సి.హెచ్.పి లో విధులు నిర్వహిస్తూ మెడికల్ ఇన్వాలిడేషన్ అయిన, మరణించిన ఉద్యోగుల వారసులు4 మందికి జెవిఆర్ ఓసీ ప్రాజెక్ట్ కార్యాలయంలో ఏరియా లెవెల్ డిపెండెంట్ కమిటీ సభ్యులతో కౌన్సిలింగ్ వారి కుటుంబ సభ్యుల, సాక్షుల సమక్షంలో నిర్వహించి అన్నివివరాలు నమోదు చేసి కౌన్సిలింగ్ పూర్తి అయిన తరువాత అందరిని వైద్యపరీక్షల కొరకు పంపించి కంపెనీ నియమ నిబంధనలు అనుసరించి వారికి నియామక ఉత్తర్వులు అందజేయడం జరుగుతుందని సింగరేణి యాజమాన్యం ఒక ప్రకటనలో తెలిపింది. ఈ కార్యక్రమంలో జెవిఆర్ ఓసీ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎన్.వి.ఆర్ ప్రహ్లాద్, డి.జి.యం. (పర్సనల్) గామలపాటి వెంకట మోహన్ రావు, జెవిఆర్ ఓసి మేనేజర్ రాజేశ్వర్ రావు, సీనియర్ పర్సనల్ ఆఫీసర్లు మజ్జి మురళి, కె. దేవదాస్, సంబంధిత క్లర్క్ కొత్తపల్లి అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ పర్యటనలో పాల్గొని రేగా మాతృమూర్తికి నివాళులర్పించిన బీఆర్ఎస్ నేత సంజీవ్ నాయక్, అబ్దుల్ నబీ



**ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్)–** ఉమ్మడి ఖమ్మం జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ శుక్రవారం పర్యటించిన విషయం విధితమే. ఈ సందర్భంగా సేవాలాల్ వ్యవస్థాపక అధ్యక్షులు, బీఆర్ఎస్ రాష్ట్రనేత సంజీవ్ నాయక్, ఇల్లందు పట్టణ ఉపాధ్యక్షులు అబ్దుల్ నబీలు బీఆర్ఎస్ నాయకులతో కలిసి కేటీఆర్ పర్యటనలో పాల్గొని జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు రేగా కాంతారావు మాతృమూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఇల్లందు నియోజకవర్గ పరిస్థితులపై కేటీఆర్ తో కాసేపు చర్చించినట్టు అబ్దుల్ నబీ తెలిపారు. ఈ కార్యక్రమంలో టేకులపల్లి మండల అధ్యక్షుడు బొమ్మెర వరప్రసాద్, ఇల్లందు మండల అధ్యక్షుడు శీలం రమేష్, టేకులపల్లి మండల నాయకురాలు రేణుక, కాసాని హరిప్రసాద్ యాదవ్, బజారు సత్యనారాయణ, భానోత్ నాగేందర్, బానోత్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కూసుమంచి ఎంపిడివోగా రామచంద్రరావు...



**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్ :** కూసుమంచి మండల పరిషత్ అధికారి గా రామచంద్రరావును నియమిస్తూ జడ్పీ సీఈవో దీక్షరైనా ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటివరకు ఎంపీడీవో గా పనిచేసిన వేణుగోపాల్ రెడ్డి మహబూబాబాద్ జిల్లాకు బదిలీ అయ్యారు. ఈ మేరకు ఇక్కడే ఎంపీవో గా పనిచేస్తున్న రామచంద్రరావుకు పూర్తి బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో శుక్రవారం ఎంపీడీవో గా రామచంద్రరావు పూర్తి బాధ్యతలు చేపట్టారు. కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది అభినందనలు తెలిపారు.

## జీళ్ళచెరువులో ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు





**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్ :** మండలంలోని జీళ్ళచెరువు గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజేష్ ఆధ్వర్యంలో ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు జరుగుతున్నాయి. వర్షాకాలం కావడంతో గ్రామంలోని అన్ని వీధుల్లో డ్రైనేజీలను శుభ్రం చేస్తున్నారు. నిల్వ ఉన్న నీటిని తొలగిస్తున్నారు. ఖాళీ స్థలాల్లో నీరు నిల్వ ఉంటే వాటిని పరిశీలించి నీటిని తొలగిస్తున్నారు. స్థలం ఓనర్లను పిలిపించి నీటినీ తొలగించాలని సూచించారు. తొలగించికపోతే నోటీసులు ఇస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పెంద్ర అంజయ్య, అయితగాని నాగేశ్వరరావు, సిబ్బంది రమేష్, గోపి, వెంకన్న, నాగయ్య పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల జేపసీ జిల్లా కన్వీనర్‌గా మాదాసు





**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్ :** తెలంగాణ ఉద్యమకారుల జేపీసీ కన్వీనర్ గా నేలకొండపల్లి మండలం లోని కొత్తకొత్తూరు గ్రామానికి చెందిన మాదాసు శ్రీనివాసరావు ను నియమించారు. శుక్రవారం రాయగూడెం గ్రామానికి చెందిన తీగ రాములు ను రాష్ట్ర కార్యనిర్వహాక సభ్యులు గా నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల ప్రఫుల్ రాంరెడ్డి నియామకపు పత్రాలను అందించారు. ఈ సందర్భంగా జిల్లా నూతన కన్వీనర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ... ఉద్యమకారులకు తెలంగాణ ప్రభుత్వం 250 గజాల స్థలం తో పాటు ఇంటి ని మంజూరు చేయాలని కోరారు. ఆరోగ్యకార్డులను అందించాలని కోరారు. రైలు,బస్సు పాసులను ఉచితంగా అందించాలని డిమాండ్ చేశారు. ప్రతీ ఉద్యమకారుడు కు పెన్షన్ ను ఇవ్వాలని కోరారు. ఉద్యమకారుల పై పెండింగ్ లో ఉన్న కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఉద్యమకారులు రానున్న స్థానిక సంస్థలలో పోటీ చేయనున్నట్లు తెలిపారు. అన్ని పార్టీలు, మేదావులు మద్దతు ఇవ్వాలని కోరారు. త్వరలోనే కమిటీలు ఏర్పాటు చేసి జైసిని బలోపేతం చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు తీగ రాములు, ఎం వెంకటేశ్వరరావు,కే వెంకటనారాయణ,కే వెంకటరెడ్డి,కాకమాను మల్లికార్జున్,జి కృష్ణ,జి నాగమణి పాల్గొన్నారు.

## ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలి..

**పాలిటెక్నిక్ ఫీజులు పెంచొద్దు..**

**కళాశాల వద్ద బస్టాప్ ఏర్పాటు చేయాలి..**

**ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు సుధాకర్...**

**ఎస్ ఎఫ్ ఐ నూతన మండల కమిటీ ఎన్నిక..**



**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్ :** కళాశాలలో పాఠశాలల్లో కళాశాలలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ లెక్చరర్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని పాలిటెక్నిక్ ఫీజును ఫీజులను పెంచొద్దని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు సుధాకర్ డిమాండ్ చేశారు శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కళాశాలను పరిశీలించి విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద ఆర్టీసీ బస్సులు నిలుపుటం లేదని దీంతో విద్యార్థులు సుమారు 1 కిలోమీటర్ నడిచి వెళ్లి బస్సు ఎక్కవలసి వస్తుందని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి కళాశాల వద్ద బస్సులను నిలిపేలా చూడాలని, లేదంటే విద్యార్థులతో పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామన్నారు, పాలిటెక్నిక్ ఫీజులు 161 శాతం పెంచి పేద విద్యార్థి తల్లిదండ్రులపై ఆర్థిక భారం మోపి, విద్యార్థులను ప్రభుత్వం విద్య నుండి దూరం చేస్తుందని విమర్శించారు. కళాశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని, ప్రభుత్వాలు మారుతున్న గాని ప్రైవేట్ విద్యాసంస్థల దోపిడి విధానం మారడం లేదని, వెంటనే ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల నియంత్రణ చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని , ప్రతి తరగతి గదికి ఉపాధ్యాయుని నియమించాలని, పెండింగ్ లో ఉన్న రూం. 8000 కోట్ల స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

**ఎస్ఎఫ్ఐ నూతన మండల కమిటీ ఎన్నిక..**

అధ్యక్ష కార్యదర్శులుగా ఉమేష్, జ్ఞానేశ్వర్..సహాయ కార్యదర్శి: మణికంఠ ఉపాధ్యక్షులు: బి అజయ్ గర్ల్స్ కన్వీనర్ కో కన్వీనర్: కోమలి , అస్మా కమిటీ సభ్యులు వేణు, విశ్వతేజ, అజయ్ ,రాము మనికంట ,శ్యామ్ ,మహేష్ బాబు, కోషిని ,స్రవంతి, కీర్తన, ప్రియాంక , భార్గవి 21 మందితో కమిటీ ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాలేరు డివిజన్ అధ్యక్షుడు గాదె వరుణ్ కుమార్, మండల ఎస్ఎఫ్ఐ నాయకులు వినయ్, విగ్నేష్ , తదితరులు పాల్గొన్నారు.

## నానో యూరియా వినియోగంతో రైతులకు మేలు..

**అగ్రికల్చర్ మండల అధికారి రామడుగు వాణి...**



**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్ :** నానో యూరియా వినియోగంతో పంటలు అధిక దిగుబడి వస్తుందని, తద్వారా రైతులకు మేలు జరుగుతుందని మండల వ్యవసాయ శాఖాధికారి రామడుగు వాణి తెలిపారు. కూసుమంచి మండలంలోని గోపాలరావుపేట గ్రామంలో సునీల్ అనే రైతు పత్తి వ్యవసాయ క్షేత్రంలో శుక్రవారం డ్రోన్ తో నానో యూరియా పిచికారి చేస్తుండగా అగ్రికల్చర్ అధికారులు క్షేత్ర ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా ఏవో వాణి మాట్లాడుతూ సాంప్రదాయ యూరియాతో పోలిస్తే నానో యూరియా వినియోగించడం వల్ల అనేక లాభాలు ఉన్నాయని తెలియజేశారు. సాధారణంగా యూరియాలో నత్రజని వినియోగం సామర్థ్యం 30 నుండి 40% ఉంటుందన్నారు. నానో యూరియా పిచికారి చేయడం వల్ల 80 నుండి 85% వరకు నత్రజని వినియోగ సామర్థ్యం ఉంటుందని, నేరుగా మొక్క ఆకులపై పిచికారి చేయడం వల్ల చేయడం వల్ల తక్కువ మోతాదులో మొక్కకు అవసరమైన నత్రజనిని అందిస్తుందని, పర్యావరణం కాలుష్యం కాకుండా కాపాడుకోవచ్చని సూచించారు. నానో యూరియా, నానో డీఏపీలను కొన్ని రకాల పురుగు మందులతో కూడా కలిపి పిచికారి చేసుకోవచ్చని , ఈ విధంగా చేయడం వల్ల రైతుకి ఖర్చు కూడా ఆదా అవుతుందని , విచక్షణ రహితంగా పురుగుమందులు ఎరువులు వాడకుండా తగినంత మోతాదులో వినియోగించాలని, పర్యావరణ పరిరక్షణకు, నేల ఆరోగ్యాన్ని కాపాడేందుకు సహకరించాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటూరి పుల్లయ్య, పెంద్ర అంజయ్య, బత్తుల కన్నయ్య, సునిల్, కొండయ్య, కూసుమంచి మండల ఏఈవోలు రవీందర్, సాయిరాం, సౌమ్య, రైతులు పాల్గొన్నారు.

## రైతుల కష్టాన్ని రికవరీ చేయండి

**అక్రమార్కులపై చర్యలు తీసుకోండి**

**ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటం కమ్యూనిస్టులదే**

**విలేకరుల సమావేశంలో "కట్టా దర్గయ్య"**



**తల్లాడ సూర్య మేజర్ న్యూస్ :** కోట్ల రూపాయల రైతుల కష్టార్జితంతో నిర్మిస్తున్న రైస్ మిల్లు నాణ్యత లోపం పాటించకపోవడం వలన కూలిందని, దీనికి కారకులపై ప్రభుత్వం వెంటనే స్పందించి చర్యలు తీసుకోవడమే కాకుండా రైతుల కష్టాన్ని రికవరీ చేయాలని కుర్నవల్లి గ్రామ సిపిఎం పార్టీ కార్యదర్శి కట్టా దర్గయ్య అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని కుర్నవల్లి గ్రామంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతుల శ్రేయస్సు కోసం నిర్మాణ తలపెట్టిన రైస్ మిల్లు నాణ్యత లోపంతో నిర్మించడంతో కుప్పకూలిందని,ఈ విషయాన్ని ఆనాడే సిపిఎం పార్టీ అధికారుల దృష్టికి తీసుకెళ్లి సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసిందని,అందుకు ఫలితంగానే విచారణ చేపట్టిన అధికారులు షెడ్ నిర్మాణంలో నాణ్యత లోపించిందని రిపోర్ట్ ఇవ్వడం జరిగిందని అన్నారు. కనీస నియమ నిబంధనలు పాటించకుండా ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకొని నాణ్యత లేకుండా రైస్ మిల్ నిర్మాణం తలపెట్టి రైతుల కష్టాన్ని కాజేసిన వ్యక్తుల నుంచి నగదును రికవరీ చేసి సొసైటీ అకౌంట్లో జమ చేయాలని ప్రభుత్వాన్ని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. అంతే కాకుండా గ్రామంలో నెలకొన్న అనేక ప్రజా సమస్యలపై, సొసైటీలో జరిగిన పలు అక్రమాలపై,ధాన్యం కొనుగోలు విషయంలో అలుపెరుగని పోరాటం చేసిన ఘనత కమ్యూనిస్టులదే అని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రంలో కటింగ్ ల పేరుతో రైతుల కష్టాన్ని కాజేసినప్పుడు సైతం రైతులకు అండగా నిలబడి రైతుల అకౌంట్లో నగదును జమ చేసిన చరిత్ర సిపిఎం పార్టీకే దక్కుతుందని అన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఏ పార్టీ ఉన్న ప్రజా సమస్యలపై అనునిత్యం రాజీలేని పోరాటాలకి సిద్ధమని ఆయన అన్నారు. నాడు, నేడు,ఏనాడైనా సిపిఎం పార్టీ ప్రజల పక్షమేనని, ఈ విషయంలో ఎటువంటి అపోహలకు తావివ్వబోమని ఆయన స్పష్టం చేశారు. కుర్నవల్లి ప్రాథమిక సహకార సంఘంలో జరిగిన అవినీతి,అక్రమాలపై పూర్తిస్థాయిలో అధికారులు విచారణ చేపట్టి, అన్యాక్రాంతమైన రైతుల సొమ్మును సొసైటీ అకౌంట్లో జమ చేసే వరకు పోరాడతామని అన్నారు. ఒకవేళ అధికారులు అక్రమార్కుల నుంచి రైతుల సొమ్మును రికవరీ చేయకపోతే ప్రత్యక్ష పోరాటాలకయినా సిద్ధంగా ఉన్నామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట అయిలూరి వెంకట శేశిరెడ్డి,సత్యనారాయణ రెడ్డి, కార్యకర్తలు ఉన్నారు.

# చూస్తుండుగానే మంటలు...





## తృటిలో తప్పించుకున్న డ్రైవర్

### మంటలలో టాటాఏసీ వాహానం దగ్ధం

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్ :** వాహానం ఇంజన్ హిట్ ఎక్కటంతో షార్ట్ షూర్కుట్ జరిగి వాహనం దగ్ధమైంది...డ్రైవర్ తృటిలో తప్పించుకున్నాడు... స్థానికుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండలం లోని పైనంపల్లి టోలే గేట్ వద్ద టాటా మ్యాజిక్ వాహానం ప్రమాదవశాత్తు దగ్ధమైంది. హైద్రాబాద్ కు చెందిన వాహానం ను డ్రైవర్ ఆజాద్ శుక్రవారం ఖమ్మం నుంచి వయా కోదాడ మీదుగా హైద్రాబాద్ కు వెళ్లేందుకు నేలకొండపల్లి నుంచి వెళ్తున్నారు.టోల్ గేట్ వద్ద కు రాగానే... వాహనం ఓవర్ హిట్ ఎక్కటంతో వైర్లు షార్టు షర్కూట్ జరిగి ఒక్కసారిగా మంటలు వ్యాపించాయి. మంటల వ్యాపించటంతో డ్రైవర్ వాహానం ను పక్కకు నిలిపి దూకటంతో.. డ్రైవర్ తృటిలో ప్రమాదం నుంచి తప్పించుకున్నారు. స్థానికులు ఫైర్ ఇంజన్ కు సమాచారం ఇవ్వడంతో ఘటనా స్థలం కు చేరుకొని మంటలను అదుపులోకి తీసుకొచ్చేందుకు కృషి చేసింది.అయినప్పటికీ వాహానం మంటల్లో దగ్ధమైంది.

# కేటీఆర్ వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలి



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్ :** జిల్లా మంత్రుల పై మాజీ మంత్రి కేటీఆర్ చేసిన వ్యాఖ్యల ను ఉపసంహరించుకోవాలని పాలేరు డివిజన్ కాంగ్రెస్ నాయకులు రావెళ్ల కృష్ణారావు డిమాండ్ చేశారు.మండల కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క,మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి లపై కేటీఆర్ అనుచి వ్యాఖ్యలు చేయటం సిగ్గుచేటు అన్నారు. కేటీఆర్ అహంకారంతో మాట్లాడటం సరికాదని అన్నారు.జిల్లా తో పాటు, రాష్ట్రం ను అభివృద్ధి వైపు తీసుకెళ్లేందుకు కీలకంగా మారిన మంత్రుల పై నోరుపారేసుకుంటే తగిన మూల్యం చెల్లిస్తామని హెచ్చరించారు. మంత్రులకు బహిరంగ క్షమాపణ చెప్పకపోతే సహించేది లేదని హెచ్చరించారు.బీఆర్ఎస్ కు ప్రజలు బుద్ధి చెప్పి ఇందిరమ్మ రాజ్యం ను తెచ్చుకున్నారని అన్నారు. అయినా మీకు ఇంకా అహంకారం తగ్గకపోవడం సిగ్గుచేటు అన్నారు. జిల్లాలో మంత్రులు చేస్తున్న అభివృద్ధి చూసి... మతిభ్రమించి మాట్లాడుతున్నారని అన్నారు.స్థానిక సంస్థల ఎన్నికలతో టిఆర్ఎస్ దుకాణం బంద్ చేయటం ఖాయమన్నారు.ఈ విలేకరుల సమావేశంలో నాయకులు బచ్చలకూరి నాగరాజు,జెర్రిపోతుల సత్యనారాయణ,గుండా బ్రహ్మం,కడియాల నరేష్, మారగాని అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# జాగ్రత్తలతో టిబిని నయం చేయవచ్చు!

### వైద్య అధికారిణి డాక్టర్ తనూష

**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్ :** టీబీ వ్యాధిని అవగాహనతో నయం చేయవచ్చునని పల్లె దావఖాన వైద్యురాలు డాక్టర్ తనూష అన్నారు. ముక్త్ భారత్ ప్రోగ్రాంలో భాగంగా గురువారం తాళ్ల గూడెం, పింజరమడుగు, టేకుల తండా సూర్య తండ గ్రామాలలో. టిబి రహిత అవగాహన సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారిణీ మాట్లాడుతూ సమాజం గురించి ప్రతి ఒక్కరికి అవగాహన అవసరమని అన్నారు.టీబి వ్యాధి లక్షణాలు ఉన్న వ్యక్తులకు రెండు వారాల కంటే మించి జ్వరము, దగ్గు రావడం బరువు తగ్గిపోవడం, ఆకలి లేకపోవడం దగ్గుతో పాటు రక్తం పడడం టిబి వ్యాధి లక్షణాలు అని తెలిపారు. ఈ



కార్యక్రమంలో హెచ్ ఈ ఓ కే వెంకటేశ్వర్లు, సూపర్వైజర్ రాధాకృష్ణ, ఏఎన్ఎం లు రేణుక, చిన్ని ఆశా వర్కర్లు పాల్గొన్నారు.


## జాగ్రత్తలతో టిబిని నయం చేయవచ్చు!

### వైద్య అధికారిణి డాక్టర్ తనూష

**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్ :** టీబీ వ్యాధిని అవగాహనతో నయం చేయవచ్చునని పల్లె దావఖాన వైద్యురాలు డాక్టర్ తనూష అన్నారు. ముక్త్ భారత్ ప్రోగ్రాంలో భాగంగా గురువారం తాళ్ల గూడెం, పింజరమడుగు, టేకుల తండా సూర్య తండ గ్రామాలలో. టిబి రహిత అవగాహన సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారిణీ మాట్లాడుతూ సమాజం గురించి ప్రతి ఒక్కరికి అవగాహన అవసరమని అన్నారు.టీబి వ్యాధి లక్షణాలు ఉన్న వ్యక్తులకు రెండు వారాల కంటే మించి జ్వరము, దగ్గు రావడం బరువు తగ్గిపోవడం, ఆకలి లేకపోవడం దగ్గుతో పాటు రక్తం పడడం టిబి వ్యాధి లక్షణాలు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఈ ఓ కే వెంకటేశ్వర్లు, సూపర్వైజర్ రాధాకృష్ణ, ఏఎన్ఎం లు రేణుక, చిన్ని ఆశా వర్కర్లు పాల్గొన్నారు.


# గ్రామపంచాయతీ ఉద్యోగుల సంఘం ఖమ్మం జిల్లా జేఏసీ ఏర్పాటు

### గ్రామపంచాయతీ ఉద్యోగుల సంఘం జిల్లా జేఏసీ



**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్) :** గ్రామ పంచాయతీ ఉద్యోగుల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ నీ ఏకగ్రీవం గా ఎన్నుకొన్నారు. జిల్లా కేంద్రంలోని తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఉద్యోగుల సమస్యలపై చర్చించడం జరిగింది. అనంతరం జిల్లా జేఏసీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. జిల్లా జేఏసీ అధ్యక్షులుగా దాసరి చెన్నారావు గౌరవ అధ్యక్షులుగా మేకల మల్లికార్జునరావు. ప్రధాన కార్యదర్శిగా జిడుగు నాగేశ్వరరావు .ఉపాధ్యక్షులుగా కొప్పుల నాగేశ్వరరావు.సహాయ కార్యదర్శులుగా వల్లపు రాజు. కే మహేష్. కోశాధికారిగా కాశన రంగారావు.తో పాటు జిల్లా కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం సమన్వయంతో ముందుకు వెళ్తామన్నారు.